

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 2 జులై 2025

పేజీలు 12


## గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లాలో ఈనెల జూలై 1వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం వారి ఆదేశాను సారం 3 నెలలు జిల్లాలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 774 గ్రామ పంచాయతీలలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నామని, దీని యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామ స్థాయి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భీమా పథకాల గురించి అవగాహన కల్పిస్తూ సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరికి పథకం గురించి వివరిస్తూ లబ్ధి పొందేలా చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలను ప్రధాన మంత్రి జీవనజ్యోతి యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎంజెడివై రి- కేవైసీ వంటి మరెన్నో కేంద్ర ప్రభుత్వం బీమా పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కార్యక్రమం ముందుకు సాగనుందన్నారు. ప్రతి ఒక్కరికి అవగాహనతో పాటు అకౌంట్ ఓపెన్ చేయడం ఈ కేవైసీ వంటి ప్రక్రియలను కూడా చేపట్టాలని తెలిపారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకంకు 18 నుండి 50 సంవత్సరాల వయస్సుకలిగి బ్యాంకు ఖాతా కలిగిన వారందరూ అర్హులని, కావున ఈ వయసుగల వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చున్నారు. కేవలం రూ.436లతో రూ.2లక్షల



మిగతా 2లో

## వేతన వేదనలు..




**పట్టించుకోని అధికారులు..?**

**పెండింగ్‌లో కోట్ల రూపాయల ఉపాధి కూలీల వేతనాలు**

**రెండున్నర నెలలుగా అందని వైనం**

**వేతనాలు రాకపోవడంతో పనులకు దూరంగా కూలీలు**

**తగ్గిన కూలీల గ్రాఫ్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తిరుపతి జిల్లాలో వ్యవసాయ పనులు లేని సమయంలో కూలీలకు ఉపాధి పనులే శరణ్యంగా పూట గడిచేందుకు కూలీలు ఉపాధి పనులను ఆశ్రయిస్తుంటారు. అయితే కూటమి ప్రభుత్వం కూలీల ఆశలపై నీళ్లు చల్లుతోంది. నెలల తరబడి వేతనాలు



పెండింగ్ పెట్టి పేదల కంట కన్నీళ్లు పెట్టిస్తోంది. పూట గడిచేందుకు నానా యాతన పడాల్సి వస్తోంది. వారాల తరబడి వేతనాలు ఇవ్వకపోడంతో కూలీలు సైతం పనులపై ఆసక్తి చూపడం లేదు. పనులకు స్వస్తి పలుకుతున్నారు. ఒకప్పుడు పనుల్లో వేలల్లో పాల్గొనే కూలీలు ఇప్పుడు వందల్లో, పదుల సంఖ్యకు చేరారు. ఇంతగా గ్రాఫ్ పడిపోవడానికి కారణం వేతనాలు సమయానికి ఇవ్వకపోవడమే.

**పెండింగ్‌లో వేతనాలు...** ఉపాధి కూలీలు నమ్ముకుని పనులకు వెళ్లితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వేతనాలు ఇవ్వకుండా కూలీల కడుపులు మాడుస్తోందని ఒక వ్యక్తికి దినసరి కూలి సరాసరి రూ.200 వస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. వాస్తవంగా రోజుకు ఒక వ్యక్తికి రూ.307 కూలి పడేలా అధికారులు పనులు చేయించాల్సి ఉంది. అధికారులు మాత్రం ఎవరూ ఆ దిశగా పనులు కల్పించకపోవడం గమనార్హం. ఇక వేతనాలు రెండున్నర నెలలుగా పడటం లేదు. ఉపాధివేతనాలను కూటమి సర్కార్ పెండింగ్ పెట్టింది. దీంతో ఉపాధి పనులపై కూలీలు ఆసక్తి చూపడం లేదు. అలాగే జిల్లాలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు,

మిగతా 2లో

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి: ఎమ్మెల్సీ

**ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయండి**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**ముఖ్యమంత్రి పాల్గొనే ప్రదేశాలలో నాణ్యమైన విద్యుత్ ఉండేవిధంగా చర్యలు చేపట్టాలి: జిల్లా ఎస్పీ**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 2, 3 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారు వారి కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ఎక్కడ ఎలాంటి పొరబాట్లు జరగకుండా కార్యక్రమాలను జాగ్రత్తగా మీ విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు మంగళవారం కడ పిడి కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లపై ఎస్పీ మణికంఠ చందోలు, జేసి జి.విద్యాధరితో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఎక్కడ కూడా ఎలాంటి తప్పులు జరగకుండా సంబంధిత అధికారులు విధులు సక్రంగా నిర్వహించాలని తెలిపారు. బహిరంగ సభ నందు వచ్చిన ప్రజలకు త్రాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యటనకు సంబంధించి హెలిప్యాడ్, బహిరంగ సభ, కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఇంటింటి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. జూలై నెల రెండో తేదీన బహిరంగ సభలో పాల్గొంటారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. కొత్తగా మంజూరైన పించన్లు పంపిణీ చేస్తారు. వివిధ శాఖల ద్వారా

మిగతా 8లో



## కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరిద్దాం

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు పిలుపు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అందించిన సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరిద్దామని, సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన చిత్తూరు నియోజకవర్గం



మిగతా 8లో




## మురుగు సమస్యపై జనసేన ఆందోళన

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కుమ్మరివీధి ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జనసేన నాయకులు పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. కుమ్మరి వీధిలో చాలా రోజులుగా మురికి నీరు రోడ్డు పైకి చేరి ప్రజలు తీవ్ర ఇబందులకు గురవు తున్నారని తెలిపారు. ఈ సమస్యను జనసేన నాయకులు మంగళవారం గూడూరు మునిపల్ కమిషనర్‌ని కలసి కుమ్మరి వీధిలోని డ్రైనేజ్ సమస్యను వివరించి వెంటనే పరిష్కరించాలనీ కోరుతూ వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు. పెదిశెట్టి ఇంద్రవర్ధన్ సీనియర్ నాయకులు పేటేటి చంద్రనీల్ నయీమ్ ,రాజశేఖర్ మరియు చైతన్య, శివ, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొనారు.



## బాలసదనంలో ఉచిత వైద్య శిబిరం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండో పట్టణ పరిధిలోని బాలసదనంలో ఆర్బిఎస్కె వైద్యులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం ఉమెన్ అండ్ చైల్డ్‌వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన వైద్య శిబిరంలో ఆర్ బి ఎస్ కె వైద్య సిబ్బంది విద్యార్థినులకు వైద్య పరీక్ష నిర్వ హించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో చిన్నపిల్లల వైద్యులు ప్రదీప్, డిఇఐసి మేనేజరు డాక్టర్ ఆర్ గుణశేఖర్, డాక్టర్ ఝాన్సీ రాణి డాక్టర్ దీప్తి మధుబాబు లు పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలసదనం వార్డెన్ అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.



## నరసింహ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ కు నాయుడుపేట పట్టణానికి చెందిన తెలుగు యువత నాయకులు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. మంగళవారం తిరుపతి జిల్లాపార్టీ కార్యాలయంలో నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నరసింహ యాదవ్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరంతెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, నాయుడుపేట పట్టణతెలుగు యువత నాయకులు అందిలి పోలయ్య యాదవ్, ఇనుగుంట సుధీర్ యాదవ్‌లు నరసింహ యాదవ్ కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## పింఛన్ల పంపిణీలో టిడిపి పంచాయతీ అధ్యక్షులు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాటిపేరి పంచాయతీలో టీడీపీ పంచాయతీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మంగళవారం పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ సమావేశంలో ఎంఎల్‌సి బల్లి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశంలో ఉమ్మడి జిల్లాల శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నెల్లూరు జిల్లా అభివృద్ధి,సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశా) సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా వివిధ శాఖల ప్రధాన అధికారులు వారి శాఖలకు సంబంధించి ఇచ్చిన వివరణలను క్షుణ్ణంగా తెలుసుకుని దిశా చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి అధికారులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది, అదేవిధం గా జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన అనేక విషయాల గురించి ప్రస్తావించారు.




## ఇంటింటికీ వంచన

### బాబు షూరిటీ మోసం గ్యారంటీపై ఇంటింటా ప్రచారం

**పలమనేరు మేజర్ న్యూస్:** చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ 5 వారాలు బృహత్తర కార్యక్రమం చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి, పలమనేరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త వెంకటే గౌడ ఆధ్వర్యంలో జరిగే క్యూఆర్ కోడ్ ద్వారా డాక్యుమెంట్ రిలీజ్ కార్యక్రమానికి మీడియా మిత్రులందరికీ రావాలని కోరుతున్నాము.సమయం ఉదయం 10:30 గంటలకు, బుధవారం, స్థలం ఆర్‌వీఆర్ టవర్స్, మదనపల్లి రోడ్డు నందు సమావేశం జరుగును. ఇందులో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అనుబంధ విభాగాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కోరారు.

# వేతన వేదనలు..

(మొదటిపేజీ తరువాయి)

ప్లాంటేషన్, మినీ గోకులాలు మేటీరియల్ పనులకు కోట్లు రూపాయల్లో పేమెంట్ బకాయిలో ఉంది. వేతనాల కోసం కూలీలు ఎదురు చూసి ఆవేదన పడుతున్నారు. కుటుంబాలు గడవక నానా అవస్థలు పడుతున్నారు.

**అస్తవ్యస్తంగా నిర్వహణ...** ఉపాధి పథకంలో గతంలో వైఎస్ఆర్ సిపి నేడు కూటమి ప్రభుత్వం నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. రాజకీయ రంగు పులిమి ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి పనులకు బాధ్యత లేకుండా చేశారు. రాజకీయ ఒత్తిళ్లు మితిమీరడంతో అధికారులు సైతం తల ఊపుతున్నారు. ప్రస్తుతం సీనియర్ మేట్‌లు పనులు నెట్టుకొస్తున్నారు ఫీల్డ్ అసిస్టెంట్లు నియమించకపోయినా సీనియర్ మేటీలకు ఆన్లైన్ ఎన్ఎంఎం ఎస్ ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్లు లేకుండా చేస్తున్న పనులపై రాబోవు రోజుల్లో సామాజిక తనిఖీకి చేపడితే అందులో జరిగిన అవినీతికి ఎవరిని బాధ్యులను చేస్తారో అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో ఉపాధి పనులలో ఎన్నో అక్రమాలు జరు గుతున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో సీని యర్ మేట్ ద్వారా ఉపాధి పనులను కొనసాగిస్తు న్నారు. గ్రామాల్లో ఉపాధి కూలీలు పనికి రాకున్న మస్టర్లలో హాజరు వేస్తున్నారు.

## గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

వరకు జీవిత బీమా సౌకర్యం ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా లబ్ధి పొందవచ్చునని అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కు 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు కలిగి బ్యాంకు ఖాతా కలిగిన వారందరూ ఈ పథకానికి అర్హులని, కేవలం రూ. 20 తో రూ. 2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కలదనీ అన్నారు. అటల్ పెన్షన్ యోజన ఈ పథకం 18 నుండి 40 సంవత్సరముల వయసు గలవారు అర్హులని వయసును బట్టి ప్రీమియం నిర్ధారించబడునని, 60 సంవత్సరములు పూర్తయిన తర్వాత నెలకు రూ.1000 నుండి రూ.5000 వరకు చెల్లించబడునని అన్నారు. పిఎం జెడివై రీ - కె వై సి పీఎం జేడీవై పొదుపు ఖాతాలు 10 సంవత్సరంలో పూర్తయినవి రీ- కె వై సి చేయించుకోవలెను.పై తెలిపిన జన సురక్ష పథకములకు సంబంధించిన నగదు లబ్ధిదారు ల ఖాతాలో జమ అయిన తరువాత ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నందున వారి ఖాతాలకు సంబంధించిన మొబైల్ నెంబర్ కు ఎటువంటి ఓటీపీలు వచ్చిన, ఎవరు కాల్ చేసి ఓటీపీ అడిగినా లింకు పై క్లిక్ చేయమని చెప్పినా చేయవద్దని అందుకు తగిన అవగాహనను లబ్ధిదారులకు కల్పించాలని తెలిపారు. కావున భారత ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు సంబంధించిన పాంప్లెట్స్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.





## మాధవ్‌కు బీజేపీ నేతల సత్కారం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పివిఎన్ మాధవ్ మంగళవారం విజయవాడ లో జరిగిన సమావేశంలో చిత్తూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు యస్.జగదీశ్వర నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు అట్లూరి శ్రీనివాసు, తులసీనాథ్, యస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.బాబు,యస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవికుమార్, స్టేట్ ఎక్జిక్యూటివ్ మెంబెర్ ఆంజనేయప్ప స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాశీనాథ్ మండల అధ్యక్షులు గజేంద్ర వడివేలు రామచంద్ర తదితరులు సత్కరించారు.

## జగన్‌ను అడ్డుకోవడం ఎవరి తరం కాదు

### నేదురుమల్లి. రామ్ కుమార్ రెడ్డి

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రజలు మెచ్చినా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యట నకు రానున్న సందర్భంగా అడ్డుకోవడం ఎవరు తరం కాదని, ప్రజలు ఊరుకోరని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఆఫ్ మాజీ చైర్మన్, వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నివాసంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతుంది. అంబేద్కర్ రాజ్యాంగం కాదని, రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని విమర్శించారు, రాష్ట్రంలో యాడాది పరిపాలన పూర్తయింది. గొప్పలు చెప్పుకొనేదానికే తప్ప సుపరి పాలన, స్వపరి పాలన అని ఎద్దేవ చేసారు, ఏడాది కూటమి ప్రభుత్వంలో దూసుకు తింటున్న కూటమి నాయకులు తప్పనిసరిగా మూల్యం చెల్లించు కోక తప్పదన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించిన 3వతేదీనా జగనన్న వస్తు న్నాడు, వచ్చి తీరుతాడు. రోడ్డు మార్గాన వస్తున్నాడన్నారు. రాష్ట్రంలో అక్రమ కేసులు పెట్టి నాయకులను జైల్లో పెట్టడం సరైన పద్ధతి కాద న్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి కొడవ లూరు. దామోదర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు సుధాకర్‌నాయుడు, చిట్టమూరు మండల కన్వీనర్ శ్రీనివాసుల రెడ్డి, నాగూర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మధు సూదన్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వాకాటి. జనార్దన్ రెడ్డి, నేదురుమల్లి బాబు రెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డి, నెల్లూరు. పెంచల్ రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, నాయ కులు తదితరులు పాల్గొన్నారు.



## బృహద్వారా వైష్ణవిదేవిగా అమ్మవారు

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** మండలం లోని పుదిపట్ల గ్రామంలో గల స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో 6వ రోజున బృహ ద్వారా వైష్ణవి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. మంగళవారం బృహ ద్వారా వైష్ణవి దేవిని దర్శించుకున్న వారికి శత్రు స్తంభన, శత్రు వశీకరణం, భూగృహ సమస్య పరిష్కారం జరుగును. ఆలయ ప్రధాన అర్చ కరాలు శ్రావణి ఆధ్వర్యంలో అమ్మవారికి పాలాభిషేకం చేశారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ తీర్థప్రసా దాలు భక్తులకు అందజేశారు .ఉభయ దారులుగా మదనపల్లి కు చెందిన భాస్కర్ రెడ్డి రత్నమ్మలుగా వ్యవహరించారు.



## బీసీ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని ఇందిరా మైదానంలో ఈనెల 6న జరిగే బిసి ఆత్మగౌరవ భరోసా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ మంత్రి, అంబేద్కర్-పూలే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పరసారత్నం కోరారు. నియోజకవర్గ అధ్యక్షులు తళ్లం ప్రసాద్ ఆదవర్యంలో మంగళవారం పట్టణం



లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ అల్లెన్ రాజు, జానపద కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదగిరి, తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి పాలూరు నాగార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్‌కి ఉరివేసుకొని వ్యక్తి మృతి

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, తిప్పగుంటపాలెం గిరిజన కాలనీలో కుటుంబ



కలహాలతో ఇంట్లో ఫ్యాన్‌కి ఉరేసుకుని మృతి చెందిన తాటిపర్తి ఏడుకొండలు(25) మృతి చెందాడు. భార్యాభర్తల గొడవల కారణంగా 8 నెలల క్రితం భార్య పుట్టింటికి వెళ్ళిపోవడంతో మనస్థాపంతో మూడు రోజుల క్రితం ఇంట్లో ఉరేసుకుని ఏడు కొండలు చనిపోయినట్లు తెలుస్తుంది. ఇంటినుండి దుర్వాసన రావడంతో పోలీసులకు కాలనీ ప్రజలు సమాచారం ఇవ్వడం జరిగింది. సంఘటనా స్థలానికి చేరుకుని, శవ పంచనామా నిమిత్తం గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిల్లకూరు పోలీసులు తెలిపారు.

## కుళ్ళిన వ్యర్థాలను వెంటనే తొలగించాలి-ఎంపీడీఓ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** కుళ్ళిన, పాతబడిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని పంచాయితీ కార్యదర్శులకు వెదురుకుప్పం ఎంపీడీఓ ఎల్.పురుషోత్తం ఆదేశించారు. మంగళవారం మండలంలోని సంతబైలులో జరుగుతున్న ఇంటింటికి చెత్తసేకరణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ తనిఖీ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో కొన్ని పంచాయితీలను ఐవిఆర్ఎస్ పంచాయతీలుగా ఎంపిక



చేయడం జరిగిందని, వాటి పరిధిలో జరుగుతున్న ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని సచివాలయం సిబ్బందికి, కార్యదర్శులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉమాశంకర్, ప్రజా ప్రతినిధులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



## టీడీపీ నాయకుడు మృతి

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు రెండవ పట్టణ పరిధిలోని గాంధీనగర్ వద్ద జీవాలను రక్షించే క్రమంలో రైలు ఢీకొని టిడిపి నాయకుడు బుజ్జా వెంకటసుబ్బయ్య మృతి చెందారు. మంగళవారం ఉదయం జీవాలు మేతకు తోలుకుని వెళ్లగా గాంధీనగర్ సమీపంలో జీవాలు రైలు పట్టాల మీదకు వెళ్లడంతో అపుడే వస్తున్న రైలును గుర్తించి తోలే క్రమంలో రైలు ఢీనడంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. రెండవ పట్టణం 27వ వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శిగా ఉన్న వెంకట సుబ్బయ్య మృతి పట్ల శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ సంతాపం తెలిపారు. ఆయన కుంబానికి అన్ని విధాల అండదండలు అందిస్తామని తెలిపారు. పలువురు టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## సిద్దయ్య కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండలం, చిట్టేచర్ల పంచాయతీ, దాసరిగూడెంకు చెందిన ఆర్. సిద్దయ్య కొద్దిరోజుల క్రితం ఏనుగుల దాడిలో మృత్యువాత పడ్డారు. ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు రూ.10లక్షలు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. తిరుపతి డిఎఫ్ఓ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, డీఎఫ్ఓ వివేక్ చేతుల మీదుగా రూ.10లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ పాల్గొన్నారు.



కూటమి ప్రభుత్వానికి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి సిద్దయ్య కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సచివాలయం సిబ్బందికి ఘన వీడ్కోలు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పాకాల మండలం కావలివారిపల్లె పంచాయతీ పరిధిలో విధులు నిర్వహించిన సచివాలయం సిబ్బంది మంగళవారం బదిలీకావడంతో, పంచాయతీలో ఉన్న నాయకులు, ప్రజలు వారికి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. వారు తన



సచివాలయం పరిధిలో సేవలందించిన సచివాలయం సిబ్బందికి శాలువా కప్పి సీట్లు పంచి ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకు వెనకడుగు లేదు : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 14వ వార్డులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేడాక్టర్ పాశిం సునీల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారులు ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛలను పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం హామీల అమలుకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పింఛన్లు పెంపు, గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ, తల్లికి వందనం, అమలు చేశామని త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని మండలాల్లో నాయకులు,



అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, అబ్దుల్ రహీం, నిమ్మకాయల నరసింహులు, కోడిపర్తి శ్రీధర్. నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్ర అంబేద్కర్‌గా పేరు తెచ్చుకున్న నాగయ్య కృషి ఎనలేనిది

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** దళితుల సంక్షేమం వారి సమస్యలు కోసం నిరంతరం కృషి చేసేందుకు ఎస్సీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సంఘాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి నాగయ్య అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఫర్ ఎస్సీ అండ్ ఎస్టి మాజీ సభ్యుడు కదిరిమంగళం నాగయ్య 92వ జయంతిని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం చెల్లప్ప మేస్త్రి మెమోరియల్ అంబేద్కర్ భవన్‌లో నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాథితిగా మాజీ న్యాయమూర్తి గురప్ప హాజరయ్యారు. దళితుల



హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం జీవితాన్ని అర్పించిన కదిరి మంగళం నాగయ్య 92వ జయంతిని తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు చెంగల్రాయులు మాట్లాడుతూ, "నాగయ్య దళితుల కోసం జీవితాంతం పోరాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత న్యాయమూర్తి గుర్రప్ప మాట్లాడుతూ, "డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని నాగయ్య ఆంధ్రప్రదేశ్‌లో దళితుల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఆయనను ఆంధ్ర అంబేద్కర్‌గా అభివర్ణించవచ్చున్నారు. నాగయ్య సేవలను ప్రస్తావిస్తూ పలువురు నాయకులు, సంఘ ప్రతినిధులు, కార్యకర్తలు ఆయనకు నివాళులర్పించారు. ఆయన జీవిత విశేషాలు, ప్రజలకు చేసిన సేవలు, ఉద్యమాల పట్ల ఆయన చూపిన నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత సంఘాలు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాగయ్య ఆశయాలను పాటిస్తూ, సమాజంలో మార్పు తేవాలని ప్రతి ఒక్కరూ సంకల్పించుకున్నారు.

## త్రిపుర గవర్నర్‌ను కలిసిన శ్రీభారత్ ట్రస్ట్ చైర్మన్

**కోట, మేజర్‌న్యూస్:** త్రిపుర రాష్ట్ర గవర్నర్ యన్ ఇంద్రసేనారెడ్డిని హైదరాబాదులో మంగళవారం శ్రీభారత్ ట్రస్ట్‌చైర్మన్ కె.కోటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో కోటేశ్వరరావు సత్కరించారు. శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వికాస కేంద్రాల గురించి ఇంద్రసేనారెడ్డి కోటేశ్వరావును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కుల మతాలకు అతీతంగా అందర్నీ ఒక చోటికి చేర్చి శ్రీ భారత్ ట్రస్ట్ ద్వారా మంచి విద్యను అందిస్తున్నందుకు ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వరరావును ఇంద్రసేనారెడ్డి అభినందించారు. సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగస్వామ్యం కావాలని ఇంద్రసేనారెడ్డి ఆకాంక్షించారు.



## ఘనంగా జీఎస్టీ దినోత్సవ వేడుకలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో కమిషనరేట్ 8వ వస్తువులు




మరియు సేవల పన్ను దినోత్సవాన్ని మంగళవారం, పన్నులను సరళీకరించడం పౌరులను సాధికారపరచడం అనే థీమ్‌తో తన ప్రధాన కార్యాలయంలో ఉత్సాహంగా, భాగస్వామ్యంతో నిర్వహించింది. పరోక్ష పన్ను వ్యవస్థను సరళతరం చేసి, ఒకే జాతీయ మార్కెట్ దిశగా దేశాన్ని నడిపించడంలో నిర్వహించిన కీలక పాత్రను గుర్తు చేస్తూ ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తిరుపతి కమిషనర్ ఆనంద్ కుమార్ అధ్యక్షత వహించారు గౌరవ అతిథిగా శ్రీసిటీ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా.రవీంద్ర సన్నారెడ్డి హాజరై ఈ ప్రాంతంలో పన్నుల సమ్మతిని పెంపొందించడంలో శాఖ చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు. అదనపు కమిషనర్ ఆర్.దినకరన్, జాయింట్ కమిషనర్ అంబే ఎం తదితర అధికారులు పాల్గొని తమ ప్రసంగాల్లో ప్రయోజనాలను వివరించారు. వివిధ పరిశ్రమల నుండి ఎంపికైన సంస్థలకు వారి అత్యుత్తమ సేవలు, పన్నుల సమ్మతికి గుర్తింపుగా ఎక్సలెన్స్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కమిషనరేట్‌లోని ఎంపికైన అధికారులు, సిబ్బందిని వారి ఆదర్శవంతమైన సేవలకు గాను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. వేడుకల్లో భాగంగా శాఖ సిబ్బంది సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. కమిషనర్ ఆనంద్ కుమార్ తన ముగింపులో పన్ను చెల్లింపుదారులందరికీ కృతజ్ఞతలు తెలియజేసి, పరిపూర్ణత, పారదర్శకత, మరియు సమర్థతతో కూడిన పన్ను పరిపాలనకు శాఖ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.



## జాతీయ సదస్సుకు తిరుపతి మేయర్‌ను
# ఆహ్వానించకపోవడం అన్యాయం
### - కేంద్ర మంత్రికి ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** హర్యానాలోని గురుగ్రామ్‌లో ఈ నెల 3, 4 తేదీల్లో "రాజ్యాంగం ప్రజాస్వామ్యం, జాతి నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర" అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషను ఆహ్వానించకుండా, డిప్యూటీ మేయర్‌ను నామినేట్ చేస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేయడంపై తిరుపతి పార్లమెంటు సభ్యులు డా.మద్దిల గురుమూర్తి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనపై కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వశాఖా మంత్రి మనోహర్ లాల్ కి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులోని అంశాలు పరిశీలిస్తే ...ఈ సమావేశానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ విడుదల చేసిన జీవో ప్రకారం, తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌ను ఈ సదస్సుకు పంపనున్నట్లు పేర్కొనడం, ప్రజా ప్రాతినిధ్య నిబంధనలను ఉల్లంఘించడమేనని జాతీయ సదస్సుకు తిరుపతి మేయర్‌ను ఆహ్వానించకపోవడం అన్యాయం అన్నారు.

# దక్షతకు మారుపేరు ఏపీ సీఎం చంద్రబాబు

- ఏడాదిలోనే సుపరిపాలనకు తొలి అడుగేసిన కూటమి ప్రభుత్వం
- అందుకే మాది మంచి ప్రభుత్వం
- పింఛన్ల పంపిణీ పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్షతతోనే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సూపరిపాలనకు తొలి అడుగేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేసి, ప్రశంస లందుకుంటోందని వారు తెలిపారు. అందుకే మాది ప్రజల మెచ్చిన మంచి ప్రభుత్వమన్నారు. మంగళవారం చిత్తూరులోని సి యం కె రోడ్డు, కె.ఆర్. పల్లిలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు.వృద్దులు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం, ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏ ప్రభుత్వం చేయలేని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగడం శుభపరిణామం అన్నారు. పేదలు లేని సమాజ స్థాపనే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి కోసం సంస్కరణలకు శ్రీకారం చుట్టి, ఏడాదిలోనే అద్భుతమైన వృద్ధిని వృద్ధిరేటును సాధించడం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు.



# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో తెలంగాణ భవన్‌లో కలిశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కలంకారి శాలువాతో



సత్కారం చేసి, ప్రసిద్ధ శ్రీకాళహస్తి ప్రసాదం ను అందజేశారు. ఈ భేటీలో సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే మహా శివరాత్రి ఉత్సవాలు ప్రాధాన్యం గురించి వివరించారు. ఈ ఉత్సవానికి దేశం నలుమూలల నుండి లక్షలాది భక్తులు చేరుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని, పార్టీ కోసం ఆయన చేసిన కృషి, నిబద్ధతను స్మరించుకున్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మంత్రి హోదాలో హైదరాబాద్ అభివృద్ధిలో ఆయన పోషించిన ముఖ్య పాత్రను గుర్తుచేసుకున్నారు. శ్రీకాళహస్తి దేవస్థానంలో తెలంగాణ భవన్ నిర్మాణం కోసం ప్రతిపాదనను సుధీర్ రెడ్డితో చర్చించారు. శ్రీకాళహస్తి ప్రాంతంలోని వాసులు తయారు చేసే ప్రఖ్యాత కలంకారి హస్తకళల విశిష్టతను, వాటి అంతర్జాతీయ ఖ్యాతిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కళాకారులను మరింత ప్రోత్సహించడం, కలంకారికి అవసరమైన మద్దతు అందించడం అవసరమని సూచించారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కలంకారి శాలువాను చూసి చాలా ఆనంద వ్యక్తం చేశారు శ్రీకాళహస్తిలో తయారయ్యే కలంకారీ కు సంబంధించి తెలంగాణ రాష్ట్రం సంబంధించిన ఎటువంటి సహాయం కావాలన్నా ముందుంటానని హామీ ఇచ్చారు.



## అనపగుంట గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల

**తడ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చేతుల మీదుగా తడ మండలంలోని అనపగుంట గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. గ్రామంలో పెన్షన్లు అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు తెలుగుదేశం నాయకులతో కలిసి స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బంది మరియు తడ ఉపాధి హామీ ఏపీవో, ఏపిఎం, తెలుగుదేశం నాయకులు దువ్వూరు శ్యామ్ సుందర్ రెడ్డి, రవి, బొమ్మన ఫణిని , తడ కంద్రిగ పంచాయతీ కార్యదర్శి కళా గాబ్రిల్ తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఓటేరు పంచాయతీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

### - సచివాలయం సిబ్బంది పించన్లు క్రమం తప్పకుండా ప్రతి నెల లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా...ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉదయం తిరుపతి రూరల్ ఓటేరు పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,59, 732 మంది ఫించన్ దారులకు సుమారు 111.45 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఆర్థికంగా భరోసా ఉందని కలెక్టర్ కు తెలిపారు. తిరుపతి రూరల్ ఓటేరు గ్రామ పంచాయితీ నందు మునెమ్మ వృద్ధాప్య పెన్షన్ రూ.4000, వితంతు పెన్షన్ కింద ఈశ్వరీ సుబ్రహ్మణ్యం రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, ఎంపిడిఓ రామచంద్ర, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.





## మిట్టూరులో తీరిన దాహార్తి

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పుధిపట్ల పంచాయతీ మిట్టూరు గ్రామంలో సంవత్సరాల తరబడి త్రాగునీటి సమస్య నెలకొని ఉంది. ఈ సమస్యపై గతంలో పాలకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు అన్నారు. మంగళవారం గ్రామంలోని మంచి నీటి సమస్య తీర్చడం కోసం వేసిన బోరులో సమృద్ధిగా నీరు పడటంతో గ్రామస్తుల్లో ఆనందం నెలకొని ఉంది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి చొరవతో నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మిట్టూరులో త్రాగునీరు కోసం బోరువేశారులో సమృద్ధిగా నీరు



రావడంతో గ్రామస్తులు వారికి అభినందనలు తెలిపారు. ఏళ్ల తరబడి నెలకొని ఉన్న దాహార్తి తీరినందుకు గ్రామస్తుల్లో ఆనంద ఉత్సాహాలు నెలకుని ఉన్నాయి.

# నేడు కుప్పం విచ్చేయనున్న సీఎం చంద్రబాబు

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా జూలై 2 న (నేడు)కుప్పంకు విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా జూలై 2న మ 12:30 గం.లకు శాంతిపురం మండలం తుంసి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని, అనంతరం మ 12.50 గం.లకు తుంసి లోని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణం చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభ వేదిక వద్ద పలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాల అనంతరం ఎం ఓ యూ లు కుదుర్చుకోవడం, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లు పరిశీలిస్తారన్నారు. బహిరంగ సభ అనంతరం సా.4.30 గం.లకు శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లి చేరుకొని ఇంటింటికి పర్యటించనున్నారని తెలిపారు. తదుపరి సాయంత్రం 7.05 గం.లకు ముఖ్యమంత్రి నివాసం చేరుకును రాత్రి బస చేస్తారన్నారు.కార్యక్రమంలో రెండవ రోజైన జూలై 3 న గురువారం ఉ.10:30 గం.లకు కుప్పం ఏరియా హాస్పిటల్ చేరుకొని టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించనున్నారని, అనంతరం మ. 12.15 గం.లకు ముఖ్యమంత్రి స్వగృహం చేరుకొని అధికారిక సమీక్షలు నిర్వహించనున్నారని తెలిపారు. కార్యక్రమాలను ముగించుకొని సా 4.10 గం.లకు తుమ్మిసి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుని బెంగళూరు తిరుగు ప్రయాణం అవుతారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.





# ఎన్ని అప్పులున్నా హామీలు నెరవేరుస్తున్నాం

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతిక్రైమ్, మేజర్‌న్యూస్:** ఎన్నికల హామీలను ఏడాదిలోనే 85శాతం నెరవేర్చిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్టీఆర్ భరోషా పెన్షన్లను మూడువ డిజవన్ లోని ప్రగతీనగర్‌లో ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి పంపిణీ చేశారు. ఎన్డీఏ కూటమి నాయకులతోపాటు సిపిఐ నాయకులు పెంచలయ్య పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ప్రధాన డ్రైనేజీ కాలువ ఎత్తు తక్కువుగా ఉండటంతో మురుగు నీరు పొర్లి ఇళ్ళలోకి వస్తున్నట్లు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ విస్తరిస్తున్నా విద్యుత్ అధికారులు పోల్స్ ఏర్పాటు చేయకపో తుండటంతో తమకు వీధి లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఎమ్మెల్యేకి తెలిపారు. కాగా సిపిఐ నాయకులు పెంచలయ్య ప్రగతీనగర్ లోని సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. కాగా ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మూడు వేల రూపాయల పెన్షన్ ను నాలుగు వేలు చేసి ఏడాది నిండిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. తిరుపతిలో 18వేల 664 మంది పెన్షనర్లు ఉండగా వారికి 8 కోట్లా 23 లక్షల రూపాయలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన పిఎం కిషాన్ – అన్నదాత సుఖీభవ పథకం త్వరలో ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన చెప్పారు. అలాగే ఆగష్టు 15వ తేదీ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో పెన్షన్ రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు ఐదేళ్ళు పట్టిందని ఆయన విమర్శించారు. బటన్ నొక్కి సొంత ప్రచారం మాజీ సిఎం జగన్ చేసుకున్నారే తప్ప లబ్ధిదారులకు డబ్బులు మాత్రం పడలేదని ఆయన ఆరోపించారు. 10లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం దివాళా తీయించినా ప్రధానమంత్రి నరేంద్ర మోది సహకారంతో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్ళలో ముందుకు తీసుకువెళ్ళుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు లోకేష్ లదేనని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, సిపిఐ నాయకులు పెంచలయ్య, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నడింపల్లి బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** జూలై 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా చంద్రగిరి మండలం పరిధిలోని ఎం.కొంగరవారిపల్లి పంచాయతీ నడింపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో అధికారులు,కూటమి పార్టీ, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ జూలై 1వ తేదీన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం విధిగా చేపడుతుందని తెలిపారు.దానిలోభాగంగా మంగళవారం నడింపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసి, కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకన్నారు. చంద్రగిరి మండలంలో అధికారులచోరవతో ఈ కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని,ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీచేయడంజరిగుతుందనితెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# బ్రదర్ అల్లా బక్షు అధర్య పడొద్దు అండగా ఉంటా

**-మంత్రి నారా లోకేష్‌ను కలిసిన**

**-ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ అల్లా బక్షు కుటుంబ సభ్యులు**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** బ్రదర్ అల్లా బక్షు అధర్య పడొద్దు అండగా ఉంటానని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఓజిలి ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ అల్లా బక్షు కుటుంబానికి భరోసా ఇచ్చారు మంత్రి మంగళవారం ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని వారితో భేటీఅయ్యారు మంత్రి నారాలోకేష్. అల్లా బక్షు ఆయన కుటుంబ సమేతంగా మంత్రి లోకేషను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరిస్తూ ఏం బ్రదర్ అల్లా బక్ష ఎలా ఉన్నావు అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం తన కుమార్తెలు ఇద్దరితో మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ ముచ్చటించారు. అనంతరం మంత్రి అల్లా బక్ష సమస్యలను కుటుంబం గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని బక్షుకు మంత్రి భరోసా ఇస్తూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని అన్నారు. ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకుంటాన అల్లా బక్ష కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తే తెలుగుదేశం పార్టీకి అధినేత అని ఆయన అల్లాభక్షకు భరోసా ఇచ్చారు.

# ఒంటరిగా వెళ్లే మహిళలే వీరి టార్గెట్

## – ముగ్గురి చైన్ స్నాచర్ల అరెస్ట్... 139 గ్రాముల బంగారు నగలతో సహా మోటార్ బైకు స్వాధీనం...



**తిరుపతిక్రైమ్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో ఒంటరిగా వెళుతున్న మహిళలను టార్గెట్గా చేసుకొని బంగారు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను శ్రీకాళహస్తి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 139 గ్రాముల బంగారు నగలతో పాటు ఒక మోటార్ బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మీడియాకు వివరాలను వెల్లడించారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. తమిళనాడు రాష్ట్రం, మేలైకుటూరు వండలూరు గ్రామానికి చెందిన వెంకటేష్ కుమారుడు మొత్తం మనిమరం ఆలియాస్ మణ్ణి, వెంకటగిరి టౌన్ కోళ్ల ఫారం వీధిలో ఉండే లేట్ మారీ కుమారుడు మరి మాణిక్యం, శ్రీకాళహస్తి టౌన్ భాస్కర్ పేట ఏనుగుల గుంటకు చెందిన సుబ్బరామయ్య కుమారుడు రాజా. వీరంతా చెడు అలవాట్లకు, దుర్ వ్యసనాలకు అలవాటు పడి పలు నేరాలు చేసి జైలుకు వెళుతుండేవారు. ఈ క్రమంలో జైలులో ముగ్గురు స్నేహితులుగా మారారు. జల్సాలకు డబ్బుల కోసం ఒంటరిగా వెళుతున్న మహిళలను టార్గెట్గా చేసుకొని బంగారు చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతుండేవారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో ఒంటరిగా వెళుతున్న మహిళలను ముందుగా గమనించి బైకులో వెల్లి చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతుండేవారు. బంగారు చైన్లు అమ్మి గా వచ్చిన డబ్బులతో జల్సా లు, మద్యం తాగి విలాసవంతమైన జీవితం గడుపుతుండేవారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తిరుపతి సిసిఎస్ ఏఎస్పి నాగభూషణరావు పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులకు కేసును అప్పజెప్పారు. సిసిఎస్ డిఎస్పి శ్యాంసుందర్, శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహ మూర్తి ల పర్యవేక్షణలో పోలీసులు ప్రత్యేక టీములుగా ఏర్పడి శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో గత నెల 30వ తేదీ శ్రీకాళహస్తి నుండి తిరుపతి వైపు వెళుతున్న ముగ్గురు నిందితులను నంది రెస్టారెంట్ ముందు మిట్ట కండ్రిగ వద్ద అదుపులోకి తీసుకున్నారు. వారిని తమదైన శైలిలో విచారించడంతో చైన్ స్నాచర్లుగా తేలింది. ముద్దాయిలను పట్టుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన క్రైమ్ ఏఎస్పీ నాగభూషణరావు, క్రైమ్ డి.ఎస్.పి శ్యాంసుందర్, శ్రీకాళహస్తి వన్టౌన్ సిఐ గోపి, పోలీస్ సిబ్బంది హేమాద్రి శంకరయ్య అరుణ్ కుమార్ బాలగంగాధర్ రెడ్డిలను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించి రివార్డులను అందజేశారు.

# ఉచిత ఈ క్వాలిటీ ఆరోగ్య సేవలకు ప్రజలందరూ అభ ఐడి క్రియేట్ చేసుకకోవాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, కుప్పం నియోజకవర్గం నందు ప్రత్యేకంగా ప్రజల ఆరోగ్య నిమిత్తమై టాటా గ్రూప్ ఏర్పాటు చేసిన డిజిటల్ నర్వ్ సిస్టం యొక్క పనితీరును స్టేట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ కృష్ణ బాబు మంగళవారం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి నందు నందు ఏర్పాటుచేసిన డిజిటల్ నర్వ్ సిస్టం యొక్క పనితీరును ట్రయల్ రన్ కంగుంది పి.హెచ్సి నందు ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా పరిశీలించారు. దీని ద్వారా ప్రజలకు ఏ విధంగా వైద్య సౌకర్యాలు క్వాలిటీగా అందుతాయి అనేదానిపై ప్రత్యక్షంగా పరిశీలించారు. కావున ప్రజలందరూ అభ ఐడి క్రియేట్ చేసుకుని ఈ క్వాలిటీ ఆరోగ్య సేవలను ఉచితంగా పొందవలెనని తెలిపారు. దీని ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు బిపి ,షుగర్ ,గుండెజబ్బులు, క్యాన్సర్లు ,థైరాయిడ్ లాంటివి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శ్రీ వీరపాండ్యన్, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,స్టేట్ వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ దేవి, డీయెన్నీ ఐటీ మేనేజర్ కమలేష్, స్థానిక డాక్టర్లు పాల్గొన్నారు.



## డెంగ్యూ పై అవగాహన పెంచుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** డెంగ్యూ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కృష్ణ చైతన్య, చెంగా రెడ్డిలు అన్నారు. మంగళవారం పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగీ అవగాహన నిర్మూలన మాసత్వాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. దోమల నిర్మూలన -మనందరి బాధ్యత, మన బాధ్యత దోమతెరలు వాడుదాం, డెంగేని నివారిద్దాం అను స్లోగన్లతో ఆర్కేఎం పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ పట్టుబాల కృష్ణారెడ్డి, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామదేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన జగదీష్ రాజు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పివిఎన్ మాధవన్‌ను బిజెపి పుంగనూరు మండలాధ్యక్షుడు జగదీష్ రాజు మంగళవారంతమ కార్యకర్తలతో మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రవీణ్ కుమార్ శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొని విద్యార్థికి గాయాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొత్త ఇండ్లు హైస్కూల్ వద్ద మంగళవారం ఉదయం ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొనడంతో ఎనిమిదో తరగతి చదువుతున్న అరుణ్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గమనించిన స్థానికులు గాయపడిన విద్యార్థిని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనపై పూర్తి వివరాలు పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## స్కూల్ బస్సులు తనిఖీ చేసిన ఎంవిఐ సుప్రియ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మినీ బైపాస్ రోడ్డులో మంగళవారం ఎంవిఐ సుప్రియ వాహనాలను తనిఖీ చేసిరికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానాలు విధించారు. అలాగే ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. రవాణా శాఖ నిబంధనలను వాహనదారులు కచ్చితంగా పాటించాలని లేనిపక్షంలో వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## టీడీపీతోనే మండల అభివృద్ధి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే మండల అన్ని విధాల అభివృద్ధి జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్ అన్నారు. కార్వేటి నగరంలోని స్కంద పుష్కరిణి (కోనేరు) వద్ద తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు చేరి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలనలో తొలి అడుగులి కార్యక్రమానికి సంబంధించి ఎమ్మెల్యే వి ఎం థామస్ ఆదేశాలతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, రాష్ట్ర రైతు అధ్యక్షులు జనార్దన్ రాజు, యూనిట్ ఇంచార్జ్ రవి యాదవ్, కార్వేటినగరం మండల డేటా అబ్జర్వర్ కిషోర్, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఈశ్వర్, వాసుదేవ రెడ్డి, సోమశేఖర్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

### - ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎంపీ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛను సొమ్ములను వెయ్యి రూపాయలు ఒకే సారి పెంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు అందించడంతో కూటమి ప్రభుత్వంపై సంతృప్తి, భరోసా కనిపిస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద రావుతో కలిసి చిత్తూరు నగర పాలక సంస్థ, కొంగారెడ్డిపల్లి వార్డు పరిధిలో సీఎంటీ రోడ్డులో పలువురు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల సొమ్మును పంపిణీ చేశారు. ప్రతినెల 1వ తేదీ ఉదయమే పింఛన్ సొమ్ములు అందించడం, ఒకటో తేదీ ఆదివారం అయితే ఒకరోజు ముందుగానే పింఛను సొమ్ములు అందిస్తుండడపై లబ్ధిదారులు ఎంపీ, ఎమ్మెల్యే వద్ద సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మంచి కోరే అన్ని సంక్షేమ పథకాలను, అభివృద్ధిని సమాన స్థాయిలో ముందుకు తీసుకెళుతోందని, రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తును అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఎంపీ, ఎమ్మెల్యే లు వివరించారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు సీఆర్ రాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, చిత్తూరు నియోజకవర్గ పరిశీలకు సునీల్ కుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మూట్ కోర్ట్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక రేణిగుంట రోడ్డులోని డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ లో నిర్వహించిన మూట్ కోర్ట్ పోటీలలో విజయం సాధించిన అభ్యర్థులకు కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ తిప్పారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ 2024- 25 విద్యా సంవత్సరంలో ఏర్పాటుచేసిన మూట్ కోర్ట్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మొదటి బహుమతి సాధించిన చిట్యాల సాయి కృష్ణ కౌశిక్, మనీష్ చంద్ర సాయి, యశ్వంత్ కుమార్ రెడ్డి టీంకు పదివేల రూపాయలు నగదును,ద్వితీయ బహుమతి కుమారి మానస, కుమారి మౌనిక, కుమారి విద్య శ్రీ జాస్మిన్‌కు 5000 రూపాయలు నగదును, ఉత్తమ స్పీకర్ సాయి కృష్ణ కౌశిక్ కు 5000,ఉత్తమ మెమోరియల్‌కు 5000 రూపాయల నగదు గెలుపొందారు. ఉత్తమ పరిశోధకురాలుగా కుమారి దివ్యచందనకు 5000 రూపాయలు నగదును తిప్పారెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయకుమార్ బెహరా, ప్రొఫెసర్స్ జూలీ,రష్మీ, రేఖ, శుభమస్తు పాండా, స్వగతిక, వేద వాణి, ప్యాగ్లిన్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుళ్ళిన వ్యర్థాలను వెంటనే తొలగించాలి

### - ఎంపీడీవో ఎల్ పురుషోత్తం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** కుళ్ళిన, పాతబడిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శులకు వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం ఆదేశించారు. మంగళవారం మండలంలోని సంతబైలులో జరుగుతున్న ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో కొన్ని పంచాయితీలను ఐవిఆరఎస్ పంచాయతీలుగా ఎంపిక చేయడం జరిగిందని, వాటి పరిధిలో జరుగుతున్న ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, క్లోరినేషన్ కార్యక్రమాలను వెంటనే చేపట్టాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని సచివాలయం సిబ్బందికి, కార్యదర్శులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, ప్రజా ప్రతినిధులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.





## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిని కలిసిన శేషాద్రి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పివిఎన్ మాధవ్ ను జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతానికి రాష్ట్ర అధ్యక్షులు సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన కొనియాడారు. నూతనంగా నియమితులైన బిజెపి అధ్యక్షులు మాధవ్‌ను శేషాద్రి కుమార్ ఘనంగా సన్మానించి సత్కరించారు.

## కారును ఢీకొన్న ద్విచక్ర వాహనం వ్యక్తికి గాయాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నూతన బైపాస్ రోడ్డులోని ఆర్టీవో ఆఫీస్ సమీపంలో మంగళవారం కారును వెనకవైపు నుంచి వేగంగా ద్విచక్ర వాహనం ఢీకొందిఈ ఘటనలో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న మదనపల్లి మండలంరామాచార్లపల్లె గ్రామానికి చెందిన కృష్ణమూర్తి కుమారుడు బాలాజీ (34) గాయపడ్డాడు గమనించిన వాహనదారులు 108 కి సమాచారం అందించారు. గాయపడ్డ బాలాజీని 108 సిబ్బంది పైలెట్ గోవర్ధన్ఈఎంటి నవీన్ హుటాహుటిన ప్రభుత్వ ఏరియాఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం తెలిపారు పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నారు దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్వచ్ఛ సర్వేక్షన్ పరిశీలించిన కేంద్ర బృందం



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా, పెద్దపంజాణి మండలంలోని బొమ్మరాజుపల, అమ్మరాజు పల్లె, గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమాన్ని ఆదివారం, సోమవారం కేంద్ర బృంద సభ్యుడు హేమంత్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పారిశుధ్యం, మురుగు నీటి నిర్వహణ , తడి చెత్త- పొడి చెత్త సక్రమ నిర్వహణ, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ సందర్శించి కంపోస్ట్ తయారీ గురించి, మరుగుదొడ్ల వినియోగము గురించి గ్రామాల్లోని కుటుంబాలతో విచారణ జరిపారు. అంగన్వాడి సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల్లోని మరుగుదొడ్లు, సామూహిక మరుగుదొడ్ల వినియోగం, పారిశుధ్యం నిర్వహణ, ఆలయాల వద్ద పారిశుధ్య పరిస్థితుల గురించి సర్వే నిర్వహించి ఆయా గ్రామ పంచాయతీలకు ర్యాంకులను ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా హేమంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమము సర్పంచ్ శారద, డిప్యూటీ ఎంపీడీవో శారద దేవి, ఏ ఈ ఈ ఆర్డబ్ల్యూఎస్ హేమలత, ఎస్ డబ్ల్యుఎం కన్సల్టెంట్స్ జి . బాల సుందరం, పంచాయతీ కార్యదర్శి నిరోషా, ఇంజినీరింగ్ సహాయకులు, డిజిటల్ అసిస్టెంట్, మహిళా పోలీసు, ఏఎన్ఎం ,ఆశా వర్కర్, ఎస్ బి ఎం ఎంఆర్పి సుధాకర్, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పట్టణం పల్లిపట్టు రోడ్ లోని బాలికల పాఠశాలలో బాలికలకు నగరి ఎస్ఐ విక్రమ్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి తనంతో తాకుట, చెడు ప్రభావంతో తాకుట గురించి బాలికలకు వివరించారు మహిళా సాధికారత పోక్సో కేసులు గురించి, ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 మరియు 112 కు కాల్ చేయడం,యుక్త వయస్సు వచ్చినప్పుడు వాటి ప్రభావం గురించి బాలికలకు కుప్తంగా వివరించారు బాల్య వివాహం నేరం మొదలగు వాటి పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో గాలి మురళి నాయుడు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు శ్రీ కాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు తొట్టంబేడు మండలం, ఇలగనూరు పంచాయతీలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వికలాంగులకు 6000 రూపాయలు, వితంతువులకు, వృద్ధులకు 4 వేల రూపాయల చొప్పున ప్రతినెల 1వ తారీకున ఆరు గంటలకు ఇంటి ఇంటికి వెళ్లి పింఛన్ల పంపిణీ చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కిందని, రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకుపోయినా కూటమి ప్రభుత్వం తగ్గేదే లేదంటూ పింఛన్లు పంపిణీ కార్యక్రమం సాగుతుందని, ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వీఆర్వో చరిష్మా, సర్వేయర్ ఆరిఫ్ ఖాన్, గోగినేని భాస్కర్ నాయుడు నాని తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## పివిఎన్.మాధవ్‌కి అభినందనలు

**- జనసేన పార్టీ నేత అంజూరు చక్రధర్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పివిఎన్. మాధవ్ కి మనస్పూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. అని జనసేన పార్టీ నేత అంజూరు చక్రధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి రాజకీయాలలో ఉన్న శ్రీ మాధవ్ శాసన మండలి సభ్యుడిగా పలు ప్రజా సమస్యలపై, యువత, నిరుద్యోగులకు సంబంధించిన అంశాలను చట్టసభలో ప్రస్తావించారు. జాతీయవాద దృక్పథం కలిగిన నాయకుడాయన. బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షుడిగా మాధవ్ కూటమి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్తారని కోరారు.

## ఏపీ బీజేపీ అధ్యక్షులు మాధవ్‌కు సన్మానం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షులు పోకల వంశీ నాగేంద్ర మాధవ్ ని శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ నేతలు, కార్యకర్తలు కలసి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్ నేతృ త్వంలో ఆయనకు ఘనంగా సన్మానించారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది.



మాధవ్‌ని ఈ సందర్భంగా ఘనంగా శ్రీకాళహస్తి దేవస్థానం శేషవస్త్రాలతో సత్కరించి, దేవస్థాన తీర్థ ప్రసాదాలు అందించి, ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళా గారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీ సభ్యు లు ఎస్వీ రమణ, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యులు కుప్ప ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, ఆర్. హరీష్ రెడ్డి, బాగిర్తీ వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, ప్రేమ్ కుమార్ రెడ్డి, యువమోర్చా పట్టణ అధ్యక్షులు తానికొండ్ల భరత్ నాయుడు, ఓబీసీ జిల్లా కార్యదర్శి పెద్దపాలెం రవి ఆచారి, చెందు రాయల్, సురేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలోని బుసిరెడ్డిగారి పల్లె ప్రాథ మిక పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి ని మద్దిశెట్టి రెడ్డి ప్రసాద్ వితరణగా అందజేశారు. బుసిరెడ్డి గారి పల్లెకు చెందిన మద్దిశెట్టి రెడ్డి ప్రసాద్ కుమారుడు రెడ్డి లోహితాక్ష్ పుట్టిన రోజు సందర్భంగా అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విదార్థులకు విద్యా సామగ్రి అయిన నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు సదాశివరెడ్డి మాజీ సర్పంచ్ సిబ్బాల రవీంద్ర పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్లు 95.01 శాతం పంపిణీ

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని వార్డు సచివాలయాల సెక్రటరీ లు ద్వారా జూలై 2025 మాసపు పెన్షన్లు తేదీ1-7-25 మంగళవారం ఉదయం 6 గంటల నుండి లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ 100 శాతం పూర్తి చేయాలన్నారు. వారి ఇంటి వద్దకే వెళ్లి సంబంధిత సచివాలయ సెక్రటరీలు పెన్షన్ మొత్తం అందించారు. ఈ మాసపు మొత్తం పెన్షన్లు 4489 కు గాను 4265 మంది లబ్ధిదారులకు95.01 శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు.



## ఘనంగాజాతీయ వైద్యుల దినోత్సవం

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల రుయా ఆసుపత్రి, క్లినికల్ లెక్చరర్ గ్యాలరీ ప్రాంగణంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు ఆధ్వర్యంలో, రుయా ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ జె. రాధా అధ్యక్షనలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 09 మంది ప్రముఖ డాక్టర్లను వారి అసాధారణ సేవల గుర్తించి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మహమ్మారి సమయంలో ఎందరో ప్రాణాలను కాపాడిన డాక్టర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు. డాక్టర్లు ఆరోగ్యకరమైన, ఉత్పాదక భారత దేశం యొక్క స్తంభాలని, వారిని అందుకు అనుగుణంగా గౌరవించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు . విజన్ హెల్త్ 2047" ఆరోగ్య కరమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించడంలో డాక్టర్ల ప్రముఖ పాత్ర అని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ జె రాధా మాట్లాడుతూ డాక్టర్లు ఆరోగ్యకరమైన, ఉత్పాదక భారత దేశం యొక్క స్తంభాలని, వారిని అందుకు అనుగుణంగా గౌరవించాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యఅతిథి తిరుపతి తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, వైద్యులకు శుభాకాంక్షలు తెలిపి, వైద్యులు యొక్క సేవలు ఎనలేనివని, దేవుని తర్వాత మనం రెండు చేతులు జోడించి నమస్కారాలు పెట్టేది ఒక వైద్యులకు మాత్రమే అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మెమెంటోలు ప్రశంస పత్రాలు ఇచ్చి సత్కరించారు. త్వరలో రుయా ఆసుపత్రి క్లినికల్ లెక్చరర్ గ్యాలరీని, రేనివేషన్ చేయించి



ఉపయోగంలోకి తీసుకొని వస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. మంగళవారం సన్మాన గ్రహీతలు డాక్టర్ సుబ్బారావు, విభాగాధిపతి పలమనాలజీ, డాక్టర్ ఎన్. మాధవి లత, బయో కెమిస్ట్రీ విభాగాధిపతి, డాక్టర్ జగదీష్ బాబు, అనాటమీ విభాగాధిపతి, డాక్టర్ విజయభాస్కర్, అనస్థీషియా ప్రొఫెసర్, డాక్టర్ రవి శంకర్, ఆర్తో ప్రొఫెసర్, డాక్టర్ సబిత, అసోసియేట్ ప్రొఫెసర్ జనరల్ సర్జరీ డాక్టర్ శివకల, అసోసియేట్ ప్రొఫెసర్ సామాజిక వైద్య విభాగం డాక్టర్ భువనేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రసూతి వైద్యశాల, డాక్టర్ పరమేశ్వరి బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పెథాలజీ ఈ కార్యక్రమం నిర్వహించడానికి ఒక స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడంతో వారిని ఆహ్వానించడం జరిగినది.ఆధార్ స్వచ్ఛంద సేవా సంస్థ, వారి యొక్క సేవలు వైద్య రంగంలో, విద్యారంగంలో, సామాజిక రంగంలో ఎనలేనివి అని ఎస్ వి వైద్య కళాశాల రుయా ఆసుపత్రి ప్రిన్సిపల్ సూపర్నెంట్ వారి సేవలు గుర్తించి జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైద్యులు, యూజీ, పీజీ వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఆధార్ స్వచ్ఛంద సేవా సంస్థ, రఫీ, వారి సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు కోరిన వరాలు ఇచ్చే గుండాలమ్మ తల్లి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భక్తులకు కోరిన వరాలను ఇచ్చే చల్లని తల్లి గుండాలమ్మ తల్లి జాతర మంగళవారం నగరం లోని స్థానిక కొండమిట్ట నందు జాతర నిర్వాహకులు మురుగేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సీకే బాబు సతీమణి సి కే లావణ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి తొలి హారతిని ఇచ్చారు. ఈ సందర్భంగా సి కె లావణ్య మాట్లాడుతూ పుర ప్రజలతో పాటు ఇతర ప్రదేశాల నుంచి వచ్చే భక్తులు అమ్మవారి ని భక్తిశ్రద్ధలతో పూజించి అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు పాల్గొన్నారు.

## నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణం

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండలంలోని కర్లగట్ట పంచాయతీ చీమనపల్లి గ్రామంలో మెయిన్ రోడ్ నుండి ఎస్సీ కాలనీ వరకు 1090 మీటర్లు సీఎం చంద్రబాబు సహకారంతో, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పిఎస్ మునిరత్నం, మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు పంచాయతీ పార్టీ పెద్దల సహకా రంతో 70 లక్షల తో సిసి రోడ్ పనులను మంగళవారం పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ, కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, విశ్వనాథ నాయుడు, చంద్రశేఖర్, గిరిధర్, రుద్రప్ప పలువురు కర్లగట్ట పంచాయతీ టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలలో ఘనంగా మరీచి మహర్షి జయంతి

**తిరుమల మేజర్‌న్యూస్:** శ్రీ మరీచి మహర్షి జయంతి కార్యక్రమం మంగళవారం తిరుమల ఆస్థాన మండపంలో ఘనంగా జరిగింది. టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు, వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా స్వామి, అమ్మవార్ల చిత్ర పటాలకు, మరీచి మహర్షి చిత్ర పటానికి మంగళ హారతులు సమర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ వైఖానస శాస్త్రానికి మూలపురుషుడైన విఖనస మహర్షి శిష్యుడైన శ్రీ మరీచి మహర్షి విమానార్చన కల్పం అనే గ్రంథాన్ని రచించారని తెలిపారు. శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆరాధన, విధి విధానాలకు ఈ గ్రంథం ఎంతో ప్రామాణికమైందన్నారు. ఈ గ్రంథంలో పేర్కొన్న విధంగానే శ్రీవారికి అష్టదళ పాదపద్మారాధన సేవ జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఖానస ఆగమ పండితులు గంజాం ప్రభాకరాచార్యులు, టీటీడీ వైఖానస ఆగమ సలహాదారులు అర్చకం అనంతశయనం దీక్షితులు, ఖాద్రి నరసింహాచార్యులు, పి.కే.వరదన్ భట్టాచార్యన్, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆచార్యులు గంజాం రామకృష్ణ, జాతీయ సంస్కృత విద్యాపీఠం ఆచార్యులు తనోజు విష్ణువర్ధన్, ధర్మగిరివేద విజ్ఞాన పీఠం విద్యార్థులు పాల్గొన్నారు.



## బృహత్వ రహి అలంకరణలో వరాహి దేవి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాయల చెరువు సమీపంలో వెలిసిన శ్రీ శక్తి పీఠంలో జరుగుతున్న శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బృహత్వరాహి అలంకరణలో దర్శనమిచ్చారు అమ్మవారికి పంచామృతంతో అభిషేకం నిర్వహించి నూతన పట్టు వస్త్రాలు ధరింపజేసి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు అనంతరం శ్రీ శక్తి పీఠం వ్యవస్థాపకులు వ్యవస్థాప సిద్దేశ్వర నంద మహా భారతి స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ రమణానంద భారతి ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమాలు చేపట్టారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించి పెద్ద ప్రసాదాలు అందజేశారు.

## ఆంధ్ర అంబేద్కర్‌గా పేరు తెచ్చుకున్న నాగయ్య కృషి ఎనలేనివి...

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** దళితుల సంక్షేమం వారి సమస్యలు కోసం నిరంతరం కృషి చేసేందుకు ఎస్సీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సంఘాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి నాగయ్య అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఫర్ ఎస్సీ అండ్ ఎస్టి మాజీ సభ్యుడు కదిరి మంగళం నాగయ్య 92వ జయంతిని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం శ్రీ చెల్లప్ప మేస్త్రి మెమోరియల్ అంబేద్కర్ భవన్ లో నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాధితిగా మాజీ న్యాయమూర్తి గురప్ప హాజరయ్యారు. దళితుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం జీవితాన్ని అర్పించిన కదిరి మంగళం నాగయ్య 92వ జయంతిని తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు చెంగల్రాయులు మాట్లాడుతూ, "నాగయ్య దళితుల కోసం జీవితాంతం పోరాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత సంఘాలు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాగయ్య ఆశయాలను పాటిస్తూ, సమాజంలో మార్పు తేవాలని ప్రతి ఒక్కరూ సంకల్పించుకున్నారు.



# పాత కక్షలతో 150 మామిడి చెట్లు నరికివేత

## పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఓ రైతుకు సంబంధించిన మామిడి చెట్లను కక్షగట్టి 150 మామిడి చెట్టు నరికి వేసిన సంఘటన పెనుమూరు మండలంలోని చోటు చేసుకుంది. స్థానిక రైతు పద్మనాభం వివరాలు మేరకు మండలంలోని గుంటిపల్లి పంచాయతీ రామనాదపురం గ్రామానికి చెందిన చెంగల్రాయులు కుమారుడు పద్మనాభం కు 1.75 స్థలంలో ఎకరాల పొలం మామిడి పంట సాగు చేశారు. ఈ పొలం 2010లో కొనుగోలు చేసారు. ఇందులో 15 ఏళ్ళ క్రితం మామిడి మొక్కలు నాటి నేడు ఈ మామిడి చెట్లు పల సాయాన్ని అందిస్తుంది. అయితే ఆదివారం మామిడి తోపులో సుమారు 150 చెట్లను నరికేయడంతో ఆ రైతు కుటుంబం బోరున విలపించారు. ఈ విషయమై సోమవారం పెనుమూరు పోలీస్ స్టేషన్ లో తమ చెట్లను నరికి వేసిన వారిపై అనుమానితంగా ఉన్న జయచంద్ర, రూపేష్, బాబు, తులసి, చిట్టెమ్మ, పాపులమ్మపై పద్మనాభం పిర్యాదు చేసాడు. వీరు కొద్ది రోజులుగా తనకు చెందిన స్థలంపై దొంగతనంగా 1బి సృష్టించి ఆ భూమి తమకు ఇచ్చేయాలని బెదిరిస్తున్నారని, ఈ స్థలం విషయమై పలుమార్లు భూవివాదం కూడా జరిగిందని, అయితే ఈ భూమిపై న్యాయస్థానంలో కూడా కేసు నడుస్తుందని. తమకున్న భూపట పాస్ బుక్కు, వన్ బి ధ్రువీకరణ పత్రాలను జతపరచి పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు పెనుమూరు ఎస్ఐ రామచంద్రయ్య, రెవెన్యూ అధికారులతో సంప్రదించి స్థలంవిషయంపై తహసీల్దార్‌తో విచారించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

తెదేపా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించగా పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు సీఆర్ రాజన్, నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్, రాంప్రసాద్ రెడ్డి, శ్రీధర్‌వర్మ, గిరి నాయుడు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైకాపా పాలనలో జరిగిన నష్టాన్ని పూడుస్తూ.. మొదటి ఏడాదిలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మొదటి ఏడాదిలోనే ప్రజలు గుర్తించదగిన స్థాయిలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించామన్నారు. ఈ విజయాలను ప్రజల ఇంటి వద్దకే వెళ్లి చెప్పాల్సిన అవసరం, బాధ్యత ప్రతి తెలుగుదేశం కార్యకర్తపైన, నాయకుల పైన ఉందన్నారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏ ప్రభుత్వం చేయలేని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో చేపట్టడం శుభపరిణామన్నారు. పేదలు లేని సమాజ స్థాపనే మా ప్రభుత్వ లక్ష్యమని, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి కోసం సంస్కరణలకు శ్రీకారం చుట్టి ఏడాదిలోనే అద్భుతమైన వృద్ధిరేటును సాధించడం సీఎం చంద్రబాబు నాయుడు సుపరిపాలనకు నిదర్శనమన్నారు. బుధవారం నుంచి చేపట్టనున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు సిఆర్ రాజన్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, వి.సురేంద్ర కుమార్, చంద్ర ప్రకాష్, కాజూర్ బాలాజీ, కోదండయాదవ్, నియోజకవర్గంలోని క్లస్టర్, మండల, డివిజన్ ఇన్చార్జులు, కమిటీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోవిందరాజస్వామి ఆలయంలో పుష్పయాగానికి శాస్త్రోక్తంగా అంకురార్పణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో జూలై 2వ తేదీ బుధవారం జరుగనున్న పుష్పయాగానికి మంగళవారం సాయంత్రం 5.30 - 8.30 గం.ల మధ్య సేనాధిపతి ఉత్సవం, శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ విష్వక్సేనులవారు ఆలయ మాడ వీధుల్లో విహరించారు. ఆ తరువాత అంకురార్పణ కార్యక్రమాలు చేపట్టారు. జూలై 02వ తేదీ బుధవారం ఉదయం 9.30 గంటలకు సతీసమేత గోవిందరాజస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4 గంటల వరకు వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పలురకాల పుష్పాలు, పత్రాలతో శ్రీదేవి , భూదేవి సమేత స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 6 - 7.30 గం.ల వరకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను ఆశీర్వదించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో ముని కృష్ణారెడ్డి, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# హనుమంత వాహనంపై కల్యాణ వేంకటేశ్వరుడు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా మంగళవారం హనుమంత వాహనంపై కల్యాణ వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను ఆశీర్వదించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ చేపట్టారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా బుధవారం రాత్రి గరుడ వాహనంపై స్వామి వారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, అధికారులు పాల్గొన్నారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

వివిధ పథకాల కోసం బ్యాంకులు మంజూరు చేసిన సబ్సిడీ రుణాలకు సబంధించిన చెక్కులు పంపిణీ చేస్తారు. ఏస్ ఇండస్ట్రీస్, ఈ రాయిస్, ఎస్వీఎఫ్ సోయా బీన్స్ అనే కంపెనీలతో కడా తరపున ఎంవోయూలు కుదుర్చుకుంటారు. వీటిలో ఏస్ ఇండస్ట్రీన్ అనేది పాల ద్వారా మెడిసన్కు సంబంధించిన ఉత్పత్తుల కంపెనీ కాగా, ఎస్వీఎఫ్ సోయా బీన్స్ అనేది సోయా గింజల ద్వారా ఆహార ఉత్పత్తుల కంపెనీ. ఇక ఈ రాయిస్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి కంపెనీ. ఈ కంపెనీ ద్వారా 10 ఎలక్ట్రిక్ ఆటోలను ముఖ్యమంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. ప్రత్యేక ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు, సబ్సిడీ మీద అందిస్తున్న ఎలక్ట్రిక్ సైకిళ్లు పంపిణీ చేయనున్నారు. ఎస్పి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న హెలిప్యాడ్, తుంశీ ఏపి మోడెల్ స్కూల్, తదితర ప్రాంతాలలో పటిష్ఠ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇంటింటి సర్వేలో మంచి ఫ్లడ్ లైట్స్, పటిష్టమైన భారీ కేడ్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# జాతీయ రహదారి నిర్మాణంతో విద్యార్థులకు ఇక్కట్లు

**- జాతీయ రహదారుల అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులకు ఇబ్బందులు**



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ముందు చూపు కొరవడి జాతీయ రహదారుల అధికారుల నిర్లక్ష్యంతో 60 మంది విద్యార్థులు బడికి వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... రొంపిచెర్ల మండలంలోని బండక్రింద పల్లి గ్రామపంచాయతీలో ఉపాధ్యాయులు, విద్యార్థుల కథనం మేరకు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నది . ఇక్కడ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఈ క్రమంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నూతన ప్రభుత్వ పాఠశాల భవనం ఏర్పడింది. నూతన పాఠశాల భవనం ఏర్పడడంతో ఓవైపు గ్రామస్థులు, విద్యార్థులు సంతోషానికి గురిచేసింది. కానీ ఈ సంతోషం అనతి కాలంలోనే భయాందోళనలకు కారణమైంది. దీనికి కారణం జాతీయ రహదారికి నూతన పాఠశాల భవనం మరోవైపు, 90 శాతం గ్రామం ఉండడమే. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి పనులు ముమ్మరంగా పూర్తయ్యే దశకు చేరుకుంది. ఇంత కాలం రోడ్డుకు ఇటు వైపు నుండి దాటుకుని అటు వైపు వున్న పాఠశాలకు చిన్నారులు వెళ్ళేవారు. ఈ సందర్భంలో ప్రమాదాల బారిన పడిన సంఘటనలు తల్లిదండ్రులను కలచి వేశాయి. ఈ క్రమంలో రహదారి పనులు చివరి దశకు చేరుకోవడంతో అభం శుభం తెలియని చిన్నారులు జాతీయ రహదారి దాటుకొని వెళ్లే పరిస్థితి అత్యంత భయంకరంగా మారింది. ఇంతవరకు గ్రామానికి అండర్ పాస్ దారిని కల్పిస్తామని తెలిపిన జాతీయ రహదారి పర్యవేక్షణ అధికారులు ఇప్పుడు మాట మార్చి ఇక్కడ అండర్ పాస్ ఏర్పాటు చేయడానికి వీలుకాదని తేల్చారు. దీంతో ఆగ్రహానికి గురైన తల్లిదండ్రులు చిత్తూరు జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. అయినా సమస్య గురించి శాశ్వత పరిష్కార మార్గాలు స్థానిక అధికార యంత్రాంగం చూపలేదని ఆవేదన చెందుతున్నారు. ఇక చేసేది లేక తమ పిల్లలను ప్రభుత్వ బడికి ప్రాణాలకు తెగించి పంపడం సాధ్యం కాదని చదువుకున్న బిడ్డల ప్రాణాలే ముఖ్యమని



మూకుమ్మడిగా మంగళవారం పాఠశాలకు తమ పిల్లలను పంపడం మానేశారు. సురక్షితమైన దారి చూపే వరకు తమ బిడ్డలను పాఠశాలకు పంపమని విలేకరుల ముందు వారి గోడు తెలిపారు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందం సైతం దారి సమస్య ఉన్న మాట వాస్తవమేనని చిన్నపిల్లలు కాబట్టి జాతీయ రహదారి దాటుకుని వచ్చి వెళ్లే పరిస్థితుల్లో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి సైతం తాము కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమరనాథ్, ఎంఈవో శ్రీనివాసులు, పాఠశాల కమిటీ చైర్మన్ సలీమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయంత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 95.38 శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉదయం 6 గంటల నుంచి సాయంకాల ఆరు గంటల వరకు 95.38% ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ప్రతి సచివాలయంలోనూ లబ్ధిదారులకు



వారి ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థులు అధికారులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ చెందిన తౌకీర్ ఖాన్ జన్మదిన సందర్భంగా రాస్ వృద్ధాశ్రమ నందు అన్నదానం పండ్లు స్వీటు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రఫీ అమితుల్లా యశ్వంత్ ఖాన్ సర్దార్, సిరాజ్ మణిరెడ్డి సర్దార్ ధనంజయ వర్మ పాల్గొన్నారు.



# ప్రగతి నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించండి

**- ఎమ్మెల్యేకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య వినతి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి మూడవ డివిజన్ పరిధిలో ఉన్న ప్రగతి నగర్ కాలనీలో తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్ చేశారు మంగళవారం మూడవ డివిజన్ పరిధిలో ఉన్న ప్రగతి నగర్ ఫారెస్ట్ కాలనీ పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు వృద్ధులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కాలనీ వాసులతో కలిసి ప్రగతి నగర్ లో నెలకొన్న మౌలిక వసతులైన త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయాలని గత ఆరు మాసాలుగా వీధిలైట్లు వెలగక పోవడం ఫారెస్ట్ కాలనీ నివాసమున్నవారికి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కాలవల్లో పేరుకుపోయిన చెత్తా చెదారంతో మురికి నీరు నిండిపోయి రోడ్లమీదకు పారుతున్న పట్టించుకునే పాపాన పోవడం లేదని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని తిరుపతి శాసనసభ్యులు ను డిమాండ్ చేశారు నేరుగా ఎమ్మెల్యేను ఎక్కడెక్కడ ఏ సమస్యలతో ఆ ప్రాంతానికి తీసుకెళ్లి చూపెట్టడం జరిగింది. ప్రగతి నగర్ గరుడాద్రి నగర్ పార్వతీపురం ఫారెస్ట్ కాలనీ లలో 20 మందికి పైగా కొత్త పెన్షన్ దారులు ఉన్నారని వారందరికీ కూడా పెన్షన్లు మంజూరు చేయాలని అలాగే గత ప్రభుత్వం రోడ్ల పేరుతో పేదల ఇల్లును తొలగించారని ఇండ్లు కోల్పోయిన పేదలకు తిరిగి ఇంటి స్థలాలు చూపెట్టడం గాని నష్టపరిహారం చెల్లించడం గానీ చేయలేదని తక్షణమే రోడ్డు వల్ల ఇల్లు కోల్పోయిన మస్తాన్ ఇతర నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ప్రకారం వారికి పట్టాలు మంజూరు



చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ అందరికీ అత్యంత అవసరమైనది త్రాగునీరు అని తాగునీటి పైపులు పగిలిపోయి పేదలు ఇబ్బంది పడుతున్నారు మున్సిపల్ అధికారులకు తెలియజేసి తక్షణమే కొత్త పైపులు వేయిస్తామని ఫారెస్ట్ కాలనీకి విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు డ్రైనేజీ కాలువల సమస్యను పరిష్కరిస్తామని అలాగే గత ప్రభుత్వం వల్ల ఇండ్లు కోల్పోయిన పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేస్తామని వారు మీడియా సమక్షంలో హామీ ఇచ్చారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం రెడ్డయ్య నాయుడు, జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి ప్రగతి నగర్ యూత్ కమిటీ సభ్యులు శ్రీధర్ చంద్ర నాని చలపతి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీఉపాధ్యాయులకు సన్మానం

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** బదిలీపై వెళ్లిన బొమ్మయ్య గారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ప్రస్తుత ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధి కోసం చేసిన సేవలు ఘణనీయమని అన్నారు. పాఠశాలకు సేవ చేసి పాఠశాల పురోభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. అలాగే బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలపై వారికి వున్న అనుభవాలను పంచుకున్నారు. బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు హైమావతి, ఉపాధ్యాయులు చిన్న రెడ్డెప్ప నాయుడు, రమేష్, వెంకటనారాయణ, రంగారెడ్డి లకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య, ఉపాధ్యాయులు ఆఫీజుల్లా, కళ్యాణి, జాఫర్ బాషా, గుర్రప్ప, సుధాకర్, స్వర్ణలత, సంపూర్ణ పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి మార్క్ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ...**
**- 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు, ఏపీ బీసీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యర్శి హేమావతి...**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**
యావత్ ప్రపంచంలోని రాష్ట్రాల అభివృద్ధిలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలను ఆంధ్ర రాష్ట్రంలో అమలుపరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి కేరాఫ్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచారని వృద్ధ, వికలాంగ, వితంతు ల కోసం ముఖ్యమంత్రి మానస పుత్రికగా పేరుందిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇండ్ల వద్దకే వెళ్లి అందిస్తున్నారు 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు, ఏపీ బీసీ సంక్షేమ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిహేమావతి పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాలతో నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ పర్యవేక్షణలో ఇంటింటా పెన్షన్ పండుగను నిర్వహిస్తున్నామని అన్నారు. మంగళవారం 32 వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పెన్షన్లను సచివాలయ కార్యదర్శులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత విజన్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కంకణ బద్ధులై రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గంలో నియోజకవర్గ ఎండ్ అండ్ డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ సైతం నియోజకవర్గ అభివృద్ధికి కేర్ ఆఫ్ నిలిచారని అన్నారు. నియోజకవర్గ పరిధిలో పెన్షన్లను అందుకుంటున్న లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించాలని ఆదేశించడంతో ఆయన ఆదేశానుసారం పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందిస్తున్నామన్నారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి పై చిత్తూరు శాసనసభ్యులు అసెంబ్లీలో గలమెత్తి చిత్తూరు సింహంగా మారారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను రప్పించడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. గతంలో ఎంతో మంది శాసనసభ్యులు చిత్తూరు నియోజకవర్గాన్ని పాలించిన కనీసం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పై ప్రసంగించేందుకు ముందుకు రాలేకపోయారని కూడా తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి ఆ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్న ఘనత కూడా గురజాల జగన్ మోహన్‌కి చెందుతుందని అలాగే 32 వ డివిజన్ పరిధిలో ప్రతినెల మొదటి రోజే 90% పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ పెన్షన్ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో వార్డ్ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్, మహిళ పోలీస్ తేజ వార్డు కార్యదర్శులు కిషోర్,మోహన్, రెడ్డి ప్రసాద్, కిషోర్,షాహినూర్, హారిక , దుర్గ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# పెండింగ్ ప్రాజెక్ట్ భూసేకరణ, నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా త్వరితగతన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, రామ్మోహన్, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఏ పి ఐ ఐ సి ప్యాకేజీ 5 , ఎ డి బి రోడ్లు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డెప్యూటీ తాసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.





# మద్యం తాగి వాహనాలు నడిపిన 14 మందికి జరిమానా: ట్రాఫిక్ సిఐ

**చిత్తూరు క్రైం మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు డి.ఎస్పీ సాయినాథ్ ఆద్వర్యంలో చిత్తూరు ట్రాఫిక్ సిఐ నిత్య బాబు పట్టణంలోని వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ 14 మంది పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో మంగళవారం ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ కుమారి ఉమా దేవి 14 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ. 1,40,000 జరిమానా విధించడం జరిగింది.సిఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియ మాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లాలోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. మద్యం తాగి వాహనం నడప డం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందన్నారు. మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000 జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు, రెండవ సారి నేరం చేస్తే రూ. 15,000 లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని, వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా, రహదారి నిభందనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని సిఐ కోరారు.



# బిజెపి అధ్యక్షులు మాధవ్‌తో డాక్టర్ చంద్రప్ప



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారికి తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి...

## - రూరల్ సీఐ చిన గోవిందు



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు విద్యార్థులకు సూచించారు. మంగళవారం తిరుపతి రూరల్ పరిధిలోని ఎన్నారై కళాశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని సీఐ చిన్న గోవిందు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఫోన్లకు మెసేజ్ లు, లింకులు పంపినప్పుడు వాటిని తాకకుండా ఉండాలన్నారు. డబ్బులు ఆశ చూపించి మనకు ఎర్ర వేస్తారని, వాటి పట్ల దూరంగా ఉండాలన్నారు. యువత క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికరమైన పరిణామాలను విద్యార్థులకు సుదీర్ఘంగా వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువుతూ మంచి సత్ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎన్నారై కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పివిఎన్ మాధవ్ ను సత్కరించిన బిజెపి నేతలు

**కుప్పం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పివిఎన్ మాధవ్ మంగళవారం విజయవాడ లో జరిగిన సమావేశంలో చిత్తూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు యస్.జగదీశ్వర నాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శులు అట్లూరి శ్రీనివాసు, తులసీనాథ్, యస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.బాబు,యస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవికుమార్, స్టేట్ఎక్జిక్యూటివ్ మెంబెర్ ఆంజనేయప్ప స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాశీనాథ్ మండల అధ్యక్షులు గజేంద్ర వడి వేలు రామచంద్ర సత్కరించారు.



# పేదల పక్షపాతి సీఎం నారా చంద్రబాబు నాయుడు

## -తెలుగుదేశం నేత కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు

**ఓజిలి,మేజర్ న్యూస్:** పేదల పక్షపాతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు కికూటమి ప్రభుత్వానికే దక్కిందనితెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు ఓజిలి గ్రామంలో అధికారులతో కలిసి మాజీ సర్పంచ్ పాడి వెంకటస్వామి యాదవ్ ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ వార్డుల్లో తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా సాగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్ధవంతంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ హ యాంలో జగన్ బటన్ నొక్కుతున్నాననం టూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధిని గాడిలో పెట్టేందుకు నిర్విరామంగా పనిచేస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రజా ప్రయోజనాలు, రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం నినాదాలతో ముందుకు సాగుతున్నారని చెప్పారు.జూన్ 4వ తేదీన ప్రజల తీర్పుతో రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజని కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అట్ల మల్లికార్జున యాదవ్, ముమ్మడి సుధాకర్ యాదవ్, మైలం జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పీఈఎస్ వైద్య కళాశాలలో

# జాతీయ వైద్యుల దినోత్సవ వేడుక

**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం లోని పీఈఎస్ వైద్య కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జూలై 1 నాడు కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో వైద్యుల సేవలను స్మరించుకొని వారిని గౌరవించారు.ముఖ్య అతిథులందరి చేతులతో దీపప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభించారు. కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డా. హెచ్.ఆర్. కృష్ణారావు మాట్లాడుతూ వైద్యుల సేవా ప్రాధాన్యతను, వారి త్యాగభరిత జీవనశైలిని, రోగుల సంక్షేమం పట్ల వారి నిబద్ధతను ప్రస్తావించారు. పీఈఎస్ వైద్య కళాశాల వైద్య విద్యా రంగంలో చేసిన సేవలను గురించి వివరించారు. సంస్థ స్థాపితమైనప్పటి నుండి అనేక మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిందని, ఇప్పటివరకు సంస్థ నుండి మొత్తం 2,665 అండర్‌గ్రాడ్యుయేట్ వైద్యులు, 894 పోస్ట్‌గ్రాడ్యుయేట్ స్పెషలిస్టులు విజయవంతంగా తమ విద్యను పూర్తి చేసుకుని, వైద్యులుగా సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. తమ విద్యార్థులు దేశ విదేశాల్లో సమాజానికి అంకితభావంతో సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వి.ఎస్.ఎస్.ఆర్. ర్యాలి, మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రమణ్య కార్యక్రమంలో ప్రసంగించి వైద్యుల సేవలను గౌరవించారు. కార్పొరేట్ రంగానికి చెందిన గిరిశంకర్, సర్కిల్ హెడ్, డీసీబీ బ్యాంక్, బాలాజీ, జోనల్ హెడ్, ఆదిత్య బిర్లా లు కూడా వైద్య వృత్తి పాత్రను ప్రశంసించారు. చివరగా జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.





# జిల్లాలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి



**-వైద్యులు లాభాపేక్ష తో కాకుండా సేవ దృక్పథంతో సేవలు అందించాలి**

**-నిబంధనలకు వ్యతిరేకంగా రోగుల నుండి అనాథకారకంగా డబ్బులు వసూలు చేయరాదు**

**-రోగులకు సంతృప్తి స్థాయిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందించాలి**

**- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి రోగులకు సంతృప్తి స్థాయిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత వైద్యా అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం పై జిల్లా డిస్సిప్లినరీ కమిటీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము పేదలకు ఉచితంగా చికిత్స కోసం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లాలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, వైద్యులు లాభాపేక్ష తో కాకుండా సేవ దృక్పథంతో సేవలు అందించాలి అని అన్నారు. డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకంలో భాగంగా ఎంపనెల్ చేయబడిన ప్రతి ఆసుపత్రి నిబంధనలు ట్రస్ట్ సూచించిన విధానాలను కచ్చితంగా పాటించాలి అని అన్నారు. రోగుల నుండి అనధికారకంగా డబ్బులు వసూలు చేసిన వారి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుతుందని తెలిపారు. రక్తపరీక్షలు, సీటీ స్కాన్ లాంటి స్కీమ్‌లో భాగమైన డయాగ్నొస్టిక్ సేవల విషయంలో ఆర్థోపెడిక్ కేసుల్లో రోగులను తప్పుదోవ పట్టించడం, ట్రస్ట్ నిబంధనలకు వ్యతిరేకంగా అదనపు డబ్బులు వసూలు చేయరాదని అన్నారు. రోగుల పట్ల స్నేహపూర్వకంగా ప్రవర్తన మౌలిక సదుపాయాల కల్పన తో పాటు ఆసుపత్రులలో రోగుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి అని అన్నారు. ట్రస్ట్ మార్గదర్శకాల ప్రకారం త్రాగునీరు, భోజనం, ఇతర అవసరమైన సదుపాయాలను కల్పించాలి అని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి కొన్ని హాస్పటల్ నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని రోగులు సంతృప్తి చెందేలా సేవలు అందించాలని అన్నారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన వారికి వారికి ఎన్టీఆర్ వైద్య సేవ కింద వారు జబ్బుకు సంబంధించి కవర్ అవుతుందా లేదా అనేది కచ్చితంగా తెలిపేలా చూడాలని తెలిపారు. రోగులను ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఖచ్చితంగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం గురించి తెలియజేయాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్ (%=వా%) కేసులలో వైద్యం నిరాకరణ %-% స్కీమ్‌కు అర్హత ఉన్నప్పటికీ వైద్యం నిరాకరిస్తున్న సంఘటనలను పరిష్కరించాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు. కియోస్క్ తిరిగి నిర్మాణం (%=వ-ఎశీసవశ్రీశ్రీఅఅస్త్ర) -% డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ప్రమాణాలకు అనుగుణంగా హాస్పిటల్ కియోస్క్‌లను అప్‌గ్రేడ్ చేయడం, సరైన స్థలంలో ఉండేలా చూసుకోవాలి అని అన్నారు. %వా%1 బయోమెట్రిక్ ఐరిస్ పరికరాల కొనుగోలు, లబ్ధిదారుల సక్రమ గుర్తింపును సులభతరం చేయడానికి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి అని తెలిపారు. డిశ్చార్జ్ అనంతరం ఔషధాలు ఫాలోప్ సేవలు ట్రస్ట్ నిబంధనల ప్రకారం డిశ్చార్జ్ అయిన తరువాత కూడా రోగులకు అవసరమైన మందులు సహాయాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి,జిల్లా సమన్వయ అధికారి జిల్లా మేనేజర్ కె. శివకుమార్, %ఎతీ% ఎన్టీఆర్ వైద్య సేవా సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.



## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ద్రౌపతి కళ్యాణోత్సవం

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలు మంగళవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పుష్కరి నుండి తీర్థం తీసుకుని వచ్చి అభిషేక నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం విజయమ్మ పాండిచ్చేరి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద ద్రౌపది అమ్మవారు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులు మహిళలు అమ్మవారికి కర్పూర హారగురించి వడిభాలు కట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. భాగవతా దారిని రెడ్డమ్మ వైభవంగా కళ్యాణోత్స%శీ% హరికథలు నిర్వహించారు. రాత్రి వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ అంగరంగ వైభవంగా అమ్మవారికి కల్యాణోత్సవాన్ని వేద పండితులు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వర నాట్య కళామండలి కిరణ్ కుమార్ వారిచే వీధి నాటకం నిర్వహించారు. వద్ద ఆలయము చుట్టూ గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, ఉభయదారులుగా రెడ్డి కులుసులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మోహన్ రాజ్ జన్మదిన వేడుకలు

చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్. చిత్తూరు జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ జన్మదిన వేడుకలు నగరం లోని జిల్లా టీడీపీ కార్యాలయంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి చెన్నకేశవ నాయుడు విచ్చేశారు. జన్మదిన వేడుకలలో భాగంగా చిత్తూరు ఎంపీ ఎమ్మెల్యే మోహన్ రాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, గజమాలతో పాటు సాలువాను కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల పాటు కార్యాలయ కార్యదర్శి నిర్విరామంగా సేవలందిస్తున్న మోహన్ రాజ్ లాంటి నాయకుడు తెలుగుదేశం పార్టీకి ఎంతో అవసరమని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం మోహన్ రాజ్ కు పార్టీలో సముచితస్థానం కల్పించవలసిందిగా అధిష్టానానికి తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషప్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర కృషి పోరాటం పి.వి.ఎన్ మాధవ్ ప్రస్థానం



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షులు గా పి వి ఎన్ మాధవ్ మంగళవారం విజయవాడ ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ నందు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా పాల్గొని రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షులు పి వి ఎన్ మా ధవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్టి బాబు మీడియాతో మాట్లాడుతూ మాధవ్ బాల్యం నుంచే ఆర్.ఎస్.ఎస్ స్వయంసేవక్ గా క్రమశిక్షణ కలిగిన కార్యకర్త గా ఎదిగిన వ్యక్తి అని, విశాఖ లోని కృష్ణా కళాశాలలో విద్యార్థి సంఘం ఎన్నికలలో ఎబివిపి జెండా ఎగురవేసిన ఉద్యమ నాయకుడని,ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎబివిపి నాయకునిగా పలు ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర వహించారని,కార్మిక కెరటం తన తండ్రి పీ వి చలపతి రావు తనయుడిగా కార్మిక, కర్షక సంఘాల పోరాటాలలో అండగా ఉన్న శ్రామికుడు,ఆనాటి కమ్యూనిస్టు, కుల ఉన్మాద శక్తులు నుంచి నేటి కుహానా లౌకిక, దేశ వ్యతిరేక శక్తులతో మేధో పోరాటం చేస్తున్న కాషాయ యువ కిషోరం,బలహీన వర్గాల పక్షపాతి, గొంతులేని వేల గొంతుల స్వరం గా,నేటి యువతకు మాధవ్ ఆదర్శప్రాయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి, సోమశేఖర చౌదరి, శివ రాయల్, సోమనాథ్ గౌడ్, రెడ్డి మస్తాన్, బాలకృష్ణ, ఉమామహేష్, శరవణ కుమార్, వడివేలు, రామచంద్ర, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా బాబుకు కృతజ్ఞతలు తెలిపిన కాటి పేరి గ్రామస్థులు



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాటిపేరీ పంచాయతీ కాటిపేరి గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు, చౌడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) ఆధ్వర్యంలో కాటిపేరి గ్రామంలో త్రాగునీటికి ఇబ్బంది పడుతుంటే బోరు వేసి త్రాగునీటి సమస్యను తీర్చారు. సమృద్ధిగా నీరు పడటంతో గ్రామస్తులు చల్లా రామచంద్ర రెడ్డి కి మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి కి కాటి పేరి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి సుబ్రహ్మణ్యం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి జాతరలో మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం కొత్త వీరాపురం ఎల్లమ్మ జాతరలో అమ్మవారిని శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యేకి మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్. కొత్త వీరాపురం గ్రామస్థులు ప్రభు, చిన్నా,నరేష్,వర్మ, మురగయ్య, ఏడుకొండలు, గోపి, సుబ్రమణ్యం తదితరులు ఘన స్వాగతం పలికి అమ్మేవారికి సమర్పించే సారే ను అందజేసి అనంతరం ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముని రత్నం రెడ్డి, లోకనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాజా రెడ్డి, యాదవ్, రామ్ బత్తాయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం కత్తిరిపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం 68 ఇతను ద్విచక్ర వాహనంలో ఆదివారం ఉదయం వాహనంలో వెళుతుండగా కుక్క అడ్డం రావడంతో పడిపోయాడు. ఇతనికి తలకు తీవ్ర గాయాలు అయింది. ఇతన్ని వారి కుటుంబ సభ్యులు తిరుపతి పద్మావతి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 10:30 గంటలకు మృతి చెందారు. మృతుడు కృష్ణాపురం జలాశయంలో లస్కర్ గా పనిచేసే పదవి విరమణ చెందాడు. ఇతనికి భార్య కుమారుడు కలరు. మృతి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు షణ్ముగ యాదవ్ పోలీసుల ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## రైలు పట్టాలు దాటుతూ టిడిపి నాయకుడు దుర్మరణం

**- సంతాపం తెలిపిన ఎమ్మెల్యే సునీల్ కుమార్**



**గూడూరు, మేజర్‌న్యూస్:** రైలు పట్టాలు దాటుతూ గూడూరు రెండో పట్టణ 27వ వార్డు ప్రధాన కార్యదర్శి బుజ్జ వెంకటసుబ్బయ్య దుర్మరణం చెందిన సంఘటన సోమవారం గాంధీ నగర్ సమీపంలోని రైలు పట్టాలపై చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల సమాచారం మేరకు బొజ్జ వెంకటసుబ్బయ్య తనకి ఉన్న మూగజీవాలను మేపుకుంటూ రైలు పట్టాలు పై వెళ్లే క్రమంలో గుర్తుతెలియని రైలు ఢీకొని మృతి చెందినట్లు వెల్లడించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బొజ్జ వెంకటసుబ్బయ్య తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, గూడూరు రెండో పట్టణంలోని 27వ వార్డు ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు.ఆయన మృతి పట్ల గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సంతాపం తెలిపారు.

## వాకాడులో 97శాతం పింఛన్లు పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 97% పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకటవ తేదీ ఏడు గంటల నుండి మండలంలోని 19 పంచాయతీలలో వృద్దులు, దివ్యాంగులు, వివిధ రకాల వ్యాధిగ్రస్తులకు కలిపి ఇప్పుడు వరకు 97% పింఛన్లు అందించడం జరిగిందని, మిగిలినది రెండవ తేదీ పూర్తి చేస్తామన్నారు.



## ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలంలో గ్రామ గ్రామన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగింది. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందికి తోడు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్దిదారులకు వివరించారు. తిక్కవరం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ సతీష్‌రెడ్డి, ఉప సర్పంచ్ ప్రభాకర్‌యాదవ్, లింగారెడ్డి పాల్గొన్నారు. ఓడూరు గ్రామపంచాయతీ నందు సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి, గుండాల శ్రీనివాసులు పాల్గొన్నారు. బల్లవోలు గ్రామంలో వినయ్‌రెడ్డి, చెరుకూరు పద్మజ, తూర్పుకనుపూరులో ఒబ్బాయి శివకుమార్, తొణుకుమాల గ్రామంలో మేకల కుమార్, త్రివిక్రమ్, భాస్కర్, పల్లమాల గ్రామంలో సురేంద్ర, అనిల్, అన్నంబాకలో వేణుగోపాల్‌రెడ్డి, పాపయ్య, చిల్లకూరులో పట్టాభిరెడ్డి, రామచంద్రారెడ్డి, కడివేడు గ్రామంలో భాస్కర్‌రెడ్డి, జానకిరామిరెడ్డి, కమ్మవారిపాళెం గ్రామంలో వెంకటేశ్వర్లు నాయుడు, తీరప్రాంత గ్రామాల్లో మూగ శంకరయ్య, మేగనూరు వెంకటకృష్ణయ్య, కోట సతీష్‌యాదవ్, తదితరులు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు.



## వృద్ధురాలు మెడ నుంచి బంగారు చైను లాకెళ్లిన దుండగుడు

### చాకచక్యంగా దొంగను పట్టి పోలీసులకు అప్పగించిన స్థానికులు

**సత్యవేడు మేజర్‌న్యూస్:** సత్యవేడు పట్టణం కుమ్మరగుంట కాలనీ పాపానాయుడు వీధిలో నివాసమున్న వృద్ధురాలు మెడలో నుంచి పట్ట పగలే ఓ దుండగుడు బంగారు చైను లాకెళ్లిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా పాపానాయుడు వీధిలో నాగమ్మ నివాసం ఉంటుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం బజారుకు వెళ్లి నిత్యవసర వస్తువులు కొనుక్కొని నడుచుకుంటూ ఇంటికి వెళ్తుంది. ఇదే సమయంలో వృద్ధురాలు నాగమ్మ మెడలో బంగారు చైన్పై దుండగుడు కన్ను పడింది.ఈ క్రమంలో మరి కాసేపట్లో ఇల్లు చేరనుండగా నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధురాలు నాగమ్మ మెడలోని బంగారు చైనును పాపా నాయుడు వీధిలో దుండగుడు లాక్కొని పరుగులు తీశారు. ఈ నేపథ్యంలో టిడిపి నాయకుడు మురళి( చికెన్ చిన్న) కుమారుడు జగన్ దీన్ని గమనించి ద్విచక్ర వాహనం ద్వారా దుండగుడు వెంట పడ్డారు.చెన్నై మార్గంలో చాముండేశ్వరి థియేటర్ సమీపంలో రెడ్ హ్యాండెడ్గా దుండగుడునీ పట్టుకున్నారు.తదనంతరం టిడిపి నాయకుడు మురళి,జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ సమక్షంలో బంగారు చైన్తో సహా దొంగను స్థానిక ఎస్సై రామస్వామికి అప్పగించారు.అయితే దొంగ నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు చైన్ను వెంటనే బాధితురాలు నాగమ్మకు పోలీసుల అప్పగించారు. బంగారు చైను లాక్కెళ్ళిన దుండగుడు తమిళనాడు చెదురుపాకం గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.



## గుండె వైద్య నిపుణులు వై.వి.సి రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్‌న్యూస్:** చెన్నై అపోలో హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు వై.విజయ చంద్ర రెడ్డి ని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సాయంత్రం చెన్నై అపోలో హాస్పిటల్ కు చేరుకున్న ఎమ్మెల్యే వై.విజయ చంద్ర రెడ్డి కి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వై.విజయచంద్ర రెడ్డి తనకు మంచి మిత్రుడని. అందులో భాగంగా మర్యాద పూర్వకంగా కలిశానని తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలో కసాయి మార్కెట్ నందు బిల్డింగ్ కార్మికులు 1వ తేదీ ఎనిమిదిన్నర గంటలకు బిల్డింగ్ కార్మికులు చౌక్ నందు ధర్నా నిర్వహిం చినారు. ఈ సమావేశానికి అధ్యక్షుడిగా సుధాకర్ వహించినారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా మాట్లాడుతూభవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పిలుపు నిస్తూ జూలై 9వ తేదీ జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, భాష, శ్రీరామయ్య, వెంకటరమణ,వెంకటరమణ, రమణ, శీనన్న, మొదలగు వారు పాల్గొన్నారు.



# అప్పులున్నా హామీలు నెరవేరుస్తున్నాం.. ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఎన్నికల హామీలను ఏడాదిలోనే 85శాతం నెరవేర్చిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్టీఆర్ భరోషా పెన్షన్లను మూడువ డిజవన్‌లోని ప్రగతీనగర్‌లో ఎమ్మెల్యే లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి పంపిణీ చేశారు. ఎన్డీఏ కూటమి నాయకులతోపాటు సిపిఐ నాయకులు పెంచలయ్య పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ప్రధాన డ్రైనేజీ కాలువ ఎత్తు తక్కువుగా ఉండటంతో మురుగు నీరు పొర్లి ఇళ్ళలోకి వస్తున్నట్లు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ విస్తరిస్తున్నా విద్యుత్ అధికారులు పోల్స్ ఏర్పాటు చేయక పోతుండటంతో తమకు వీధి లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు వారు ఎమ్మెల్యేకి తెలిపారు. కాగా సిపిఐ నాయకులు పెంచలయ్య ప్రగతీనగర్‌లోని సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. కాగా ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మూడు వేల రూపాయల పెన్షన్ ను నాలుగు వేలు చేసి ఏడాది నిండిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. తిరుపతిలో 18వేల 664 మంది పెన్షనర్లు ఉండగా వారికి 8 కోట్లా 23 లక్షల రూపాయలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన పిఎం కిషాన్ – అన్నదాత సుఖీభవ పథకం త్వరలో ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన చెప్పారు. అలాగే ఆగష్టు 15వ తేదీ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో పెన్షన్ రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు ఐదేళ్ళు పట్టిందని ఆయన విమర్శించారు. బటన్ నొక్కి సొంత ప్రచారం మాజీ సిఎం జగన్ చేసుకున్నారే తప్ప లబ్దిదారులకు డబ్బులు మాత్రం పడలేదని ఆయన ఆరోపించారు. 10లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం దివాళా తీయించినా ప్రధానమంత్రి నరేంద్ర మోది సహకారంతో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్ళలో ముందుకు తీసుకువెళ్ళుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయుకుళు లోకేష్ లదేనని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం, సిపిఐ నాయకులు పెంచలయ్య, జనసేననాయకులు రాజారెడ్డి పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంపు ఘనత చంద్రబాబుదే

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పెన్షన్ పథకాన్ని ప్రారంభించి దేశంలోనే అత్యధిక పెన్ష న్ ఇస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమవుతుందని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఓజిలి మండల లోని పున్నె పల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు స్వయంగా వెళ్లి పెన్షన్లు అందజేశారు. వారిని ఆప్యాయంగా పలకరించి ప్రతి నెలా పెన్షన్ సక్రమంగా అందుతోందా?అని ఆరా తీశారు. అనంతరం ఆయన ఊఎన్ని ఆర్థిక సర్దుబాట్లు ఉన్నా, ఎన్ని ఇబ్బందులు వెనక్కి లాగుతున్నా, ఈ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంది. క్రమం తప్పకుండా 1వ తేదీనే పెన్షన్లు అందిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా సీఎం నారా చంద్రబాబు నాయుడు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచడంతో అవ్వ, తాతలు, అక్క చెల్లెమ్మలు లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు.గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు 2000 చేశారు అని అన్నారు . జగన్ రెండు వేల పెన్షన్ను 3000 చేస్తానని మాట ఇచ్చి మడమతిప్పరు అని అన్నారు. 250 రు ప్రకారం వంతులవారీగా నాలుగు సంవత్సరాల తర్వాత 3000 చేశారు అని అన్నారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పెన్షన్ ను లబ్ధిదారుల ఇంటి దగ్గర పంపిణీ చేసాం . తెలుగుదేశం పార్టీది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసి ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం అని ఆయన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్విమ్స్‌లో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**తిరుపతి బ్యూరో ,మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 4.00గం?లకు శ్రీ




పద్మావతి ఆడిటోరియం నందు జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డాఎఎ ఆర్.వి.కుమార్ , స్విమ్స్ డీన్ డా? అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాఎఎ అపర్ణ ఆర్ బిట్లా, నెఫ్రాలజీ సీనియర్ ప్రొ? డా? శివకుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా? వనజాక్షమ్మ, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా?ఉషాకళావత్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాఎఎ నాగరాజు సంయుక్తంగా జ్యోతిని వెలిగించి డాఎఎ బిధాన్ చంద్ర రాయ్ ఛిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళలు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ.... ముందుగా అందరికి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ.... వైద్య వృత్తి ఎంతో మహొన్నతమైనదని, ఈ వృత్తిని సామాజిక బాధ్యతగా భావించి విలువలతో కూడిన సేవలను రోగులకు అందించాలని కోరారు. ఈ క్రమంలో తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కటుంబ సభ్యుల సంక్షేమాన్ని నిర్లక్యం చేయరాదని తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రతి సంవత్సరం డా? బిధాన్ చంద్ర రాయ్ జ్ఞాపకార్ధం నిర్వహించడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం భారతదేశం వైద్యులు ఇతర వైద్య నిపుణుల అద్భుతమైన కృషిని గుర్తించడం కోసం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారని ఈ సంవత్సరం థీమ్ బిహైండ్ ది మాస్క్, హు హీల్స్ ది హీలెర్స్ అని తెలిపారు. స్విమ్స్ డీన్ డా అల్లాడి మోహన్ మాట్లాడుతూ మన స్విమ్స్ నందు జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవడం సంతోషదాయకమని, ప్రతి ఓక్కరు యం.బి.బి.యస్ విద్యార్ధిని విద్యార్థులు విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత, కొంతకాలం వైద్య విద్యాభోధకులు గా చేయాలని పిలుపునిచ్చారు.నెఫ్రాలజి సీనియర్ ప్రొ? డా? శివకుమార్ మాట్లాడుతూ... పశ్చిమ బెంగాల్ రెండో సి.యం. బిధాన్ చంద్ర రాయ్ ఒక ప్రముఖ వైద్యుడని, సి.యం.గా వైద్య రంగంలో ఆయన చేసిన సేవలకు గౌరవ సూచకంగా బిధాన్ పుట్టిన రోజైన జులై 1ని భారత ప్రభుత్వం జాతీయ వైద్యుల దినోత్సవంగా 1991లో ప్రకటించింది. అప్పటి నుండి మన దేశంలో ప్రతి ఏడాది జులై 1న నేషనల్ డాక్టర్స్ డే గా జరుపుకుంటామని తెలిపారు.ఎం.బి.బి.ఎస్ విద్యార్థులు డాక్టర్ .నిర్మల చౌదరి, డాక్టర్ ధనుశ్రీ నటరాజన్, డాక్టర్. అమ్ముత్త ,డాక్టర్. హిమాసిని మాట్లాడుతూ డాక్టర్. బిధాన్ చంద్ర రాయ్ వైద్య రంగానికి అందించిన సేవలను గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాఎఎ కళావత్, డాఎఎ శ్రీహరి రావు, డాఎఎ వెంకటరామణ, డాక్టర్లు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎర్రమ రెడ్డి, సిబ్బంది, స్విమ్స్ యస్.పి.యం.సి. డబ్ల్యు, యం.బి.బి.యస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.